# వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..

విలేకరులు కావలెను
http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...
సంప్రదించండి
తెలంగాణ 8099779988
ఆంధ్రప్రదేశ్ 9985337979
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన
- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టలు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను

సంపుటి : 2 సంచిక : 237 శనివారం 9 మార్చి 2024 పేజీలు : 8 వెల : 5/-
Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri

# గులాబీ సైన్యంలో నైరాశ్యం




- పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్‌ను 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఓడించారు
- తమకు తిరుగులేదని భావించిన గులాబీ నేతలకు షాక్
- అధికార కాంగ్రెస్ తప్పుడు హామీలే తమ ఓటమికి కారణమని తమ ఓటమికి కూడా కాంగ్రెస్‌నే బీఆర్ఎస్ బాధ్యుల్ని చేస్తోంది
- సెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, పార్లమెంటు ఎన్నికల్లో కూడా పుంజుకునే పరిస్థితి బీఆర్ఎస్‌లో కనిపించడం లేదు

తెలంగాణలో రాజకీయా పరిణామాలు వేగంగా మారుతున్నాయి. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్‌ను 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఓడించారు. తమకు తిరుగులేదని భావించిన గులాబీ నేతలకు షాక్ ఇచ్చారు. దీంతో ఆ పార్టీ నేతలు పూర్తిగా డీలా పడ్డారు. అయితే ఓటమిని సమీక్షించుకోకుండా.. అధికార కాంగ్రెస్ తప్పుడు హామీలే తమ ఓటమికి కారణమని తమ ఓటమికి కూడా కాంగ్రెస్‌నే బీఆర్ఎస్ బాధ్యుల్ని చేస్తోంది. అదే పార్టీ శ్రేణులకు రుచించడం లేదు.

-3లో

## ప్రజాపాలనలో మహిళల భాగస్వామ్యం పెరిగింది

- మహిళల ప్రాతినిధ్యం, భాగస్వామ్యం గణనీయంగా పెరిగింది
- అన్ని రంగాల్లో మహిళలను అభివృద్ధి, ప్రగతి పథంలో తీసుకెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతోంది
- ఆర్థిక స్వాలంబనకు మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, ఇంటింటికీ రూ.500 గ్యాస్ సిలిండర్ గ్యారంటీలను కొత్త ప్రభుత్వం అమల్లోకి తెచ్చాం
- అన్ని రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు, సమాన హక్కులు దక్కాలి



**హైదరాబాద్**

ప్రజా పాలనలో మహిళల ప్రాతినిధ్యం, భాగస్వామ్యం గణనీయంగా పెరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అన్ని రంగాల్లో మహిళలను అభివృద్ధి, ప్రగతి పథంలో తీసుకెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతోందన్నారు. మహిళల సాధికారితతో పాటు ఆర్థిక స్వాలంబనకు మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, ఇంటింటికీ రూ.500 గ్యాస్ సిలిండర్ గ్యారంటీలను కొత్త ప్రభుత్వం అమల్లోకి తెచ్చామని పేర్కొన్నారు. అన్ని రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు, సమాన హక్కులు దక్కాలి. మహిళల అభ్యున్నతి లక్ష్యంగా రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల ద్వారా త్వరలోనే మరిన్ని -మిగతా3లో



## మే 10 తర్వాత మాల్దీవుల భూభాగంపై విదేశీ దళాలు ఉండొద్దు

- ముయిజ్జు మరో సంచలన నిర్ణయం
- చైనా అండతో భారత వ్యతిరేక చర్యలకు పదును
- మాల్దీవుల ప్రభుత్వం భారత్‌కు వ్యతిరేకంగా మరో నిర్ణయం
- భారత దళాల ఉపసంహరణపై చర్చలు కొనసాగుతున్నాయి

## ఇక ఏటా జాబ్ క్యాలెండర్!

- నిరుద్యోగులకు గుడ్‌న్యూస్..
- ఉద్యోగాల భర్తీకి యూపీఎస్సీ తరహాలో నిర్ణీత కాలవ్యవధితో ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల
- ఇకపై ఏటా జనవరి 1వ తేదీన టీఎస్‌పీఎస్సీ, గురుకుల, పోలీసు, వైద్య నియామక బోర్డుల ఆధ్వర్యంలో జాబ్ క్యాలెండర్లు ప్రకటించాలని ప్రభుత్వం నిర్ణయం
- టీఎస్పీయస్సీ గ్రూప్-1, 2, 3, 4లతో పాటు అన్ని ప్రభుత్వ విభాగాల్లో ఉద్యోగాల ఖాళీల వివరాలను ప్రకటనలు



**హైదరాబాద్**

తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగులకు రేవంత్ సర్కార్ గుడ్‌న్యూస్ చెప్పింది. ఇకపై ప్రభుత్వ ఉద్యోగాల కోసం నిరుద్యోగులు ఏళ్లకు ఏళ్లు ఎదురుచూడాల్సిన అవసరం లేకుండా ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఉద్యోగాల భర్తీకి యూపీఎస్సీ తరహాలో నిర్ణీత కాలవ్యవధితో ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేయనుంది. ఇకపై ఏటా జనవరి 1వ తేదీన టీఎస్‌పీఎస్సీ, గురుకుల, పోలీసు, వైద్య నియామక బోర్డుల ఆధ్వర్యంలో జాబ్ క్యాలెండర్లు ప్రకటించాలని ప్రభుత్వం భావిస్తోంది. టీఎస్పీయస్సీ గ్రూప్-1, 2, 3, 4లతో పాటు అన్ని ప్రభుత్వ విభాగాల్లో ఉద్యోగాల ఖాళీల వివరాలను ప్రకటనలు వెలువరించడం వల్ల నిరుద్యోగులు ప్రణాళికాబద్ధంగా పోటీ -మిగతా3లో

## ఆ పార్టీ నేతలే టార్గెట్‌గా..

- తెలంగాణలో బీజేపీ ఆపరేషన్ ఆకర్ష్
- తొమ్మిది స్థానాలకు అభ్యర్థుల్ని ప్రకటించిన బీజేపీ
- మిగతా చోట్ల బలమైన అభ్యర్థుల కోసం వేట
- టికెట్ దక్కే ఆస్కారం లేనివాళ్లను తమ వైపు తిప్పుకునే యత్నం



**హైదరాబాద్**

లోక్‌సభ ఎన్నికల కోసం.. తెలంగాణలో తొమ్మిది స్థానాలకు అభ్యర్థుల్ని ప్రకటించిన బీజేపీ మిగతా చోట్ల బలమైన అభ్యర్థుల కోసం వేట కొనసాగిస్తోంది. ఈ క్రమంలో ఆపరేషన్ ఆకర్ష్ మొదలుపెట్టి.. ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలకు గాలం వేస్తోంది. ఆ పార్టీలోని కీలక నేతలను.. టికెట్ ఆశించి భంగపడ్డ వాళ్లను.. టికెట్ దక్కే ఆస్కారం లేనివాళ్లను తమ వైపు తిప్పుకునే యత్నం చేస్తోంది. తాజాగా.. శుక్రవారంనాడు మహబూబాబాద్ మాజీ ఎంపీ, బీఆర్ఎస్ సీనియర్ నేత సీతారాం నాయక్ ఇంటికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి వెళ్లారు. ఇటీవల బీఆర్ఎస్ మహబూబాబాద్ పార్లమెంటరీ సన్నాహక సమావేశంలో.. సిట్టింగ్ ఎంపీ మాలోత్ కవితకే టికెట్ ఉంటుందని ఆ పార్టీ అధినేత కేసీఆర్ ప్రకటించారు. దీంతో అప్పటిదాకా క్షేత్రస్థాయిలో క్రియాశీలకంగా కనిపించిన సీతారాం నాయక్ ఒక్కసారిగా సైలెంట్ -మిగతా3లో

## కాంగ్రెస్ తొలి జాబితా విడుదల



**ఢిల్లీ**

లోక్‌సభ ఎన్నికల కోసం కాంగ్రెస్ తొలి జాబితాకు ఆ పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ క్లియరెన్స్ ఇచ్చింది. ఇందులో తెలంగాణలో నాలుగు స్థానాలకు అభ్యర్థుల పేర్లు ఉన్నాయి. రానున్న లోక్ సభ ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ 36 మంది అభ్యర్థులతో తొలి జాబితాను విడుదల చేసింది. తెలంగాణలో 17 లోక్ సభ స్థానాలకు గాను నలుగురి పేర్లను ప్రకటించింది. జహీరాబాద్ నుంచి సురేష్ -మిగతా3లో

# నాడు బహిష్కరణ.. నేడు ఘన స్వాగతం!

ఒడిశా రాజకీయాలలో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. బీజేపీ నేత, 24 సంవత్సరాల క్రితం బీజేడీ నుంచి బహిష్కరణకు గురైన బిజోయ్ మహపాత్ర కుమారుడు అరబింద మహపాత్ర అదే బీజేడీలో చేరారు. ఆయన్ను బీజేడీ అధ్యక్షుడు, ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ పార్టీలోకి స్వాగతించారు. సీఎం నవీన్ పట్నాయక్ నివాసంలో అరబింద మహాపాత్ర పార్టీలో చేరారు. అరబిందను ఆత్మీయంగా పార్టీలోకిక ఆహ్వానించిన నవీన్ పట్నాయక్.. కేంద్రంపద జిల్లాలో పార్టీ మరింత బలోపేతం కోసం కృషి చేయాలని కోరారు. "మేము మిమ్మల్ని బీజేడీలోకి స్వాగతిస్తున్నాము. కేంద్రపద జిల్లా కోసం కష్టపడి పని చేయండి. మీకు నా ఆశీస్సులు ఉన్నాయి. అలాగే మీ తండ్రికి కూడా ధన్యవాదాలు" అని పట్నాయక్ అన్నారు.

ఒడిశాలో అధికార బిజూ జనతాదళ్, బీజేపీ ఇటీవల విడివిడిగా సమావేశాలు నిర్వహించిన రెండు పార్టీల సీనియర్ నేతలతో పొత్తు ఖరారు చేసుకునే దశలో ఉన్నాయనే సంకేతాలు వెలువడుతున్న నేపథ్యంలో ఈ పరిణామం చోటు చేసుకుంది. 1980 నుంచి 2000 మధ్య కాలంలో పట్కురా నుండి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన బిజోయ్, ప్రస్తుత ముఖ్యమంత్రి తండ్రి, మాజీ సీఎం బిజూ పట్నాయక్‌కు నమ్మకస్తుడిగా పేరుగాంచారు.

1997 ఏప్రిల్ 17న బిజూ పట్నాయక్ మరణించిన తర్వాత బీజేడీ ఏర్పాటులో, బిజూ చిన్న కుమారుడు నవీన్ పట్నాయక్ నాయకత్వం వహించడంలో బిజోయ్ కీలకపాత్ర పోషించారు.



పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీకి కూడా ఆయన నాయకత్వం వహించారు. అయితే ఆ తర్వాత నవీన్ పట్నాయక్ చాలా నిర్ణయాలను బిజోయ్ వ్యతిరేకించారు. ఇదే బీజేడీ నుంచి నిష్క్రమించడానికి కారణమని చాలా మంది నమ్ముతారు. తరువాత 2001లో బిజోయ్ ఒడిషా గణ పరిషత్‌ను స్థాపించారు. అది తరువాత ఎన్‌సీపీలో విలీనమైంది. ఆ తర్వాత బిజోయ్ మహపాత్ర బీజేపీలో చేరారు. ఒడిశాలో 21 పార్లమెంట్ నియోజకవర్గాలు ఉన్నాయి. 2019 లోక్‌సభ ఎన్నికల్లో బీజేడీకి అత్యధిక సీట్లు వచ్చాయి. బీజేడీ 12, బీజేపీ 8, కాంగ్రెస్ ఒక సీటు గెలుచుకున్నాయి.

# తొలిసారి నేషనల్ క్రియేటర్స్ అవార్డుల అందజేత

**న్యూఢిల్లీ:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తొలిసారి జాతీయ క్రియేటర్స్ అవార్డులను శుక్రవారం అందజేశారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఈ కార్యక్రమం జరిగింది. మొత్తం 20 విభాగాల్లో అవార్డులను అందజేశారు. కాగా సృజనాత్మక వీడియోలు, కథనాలతో సమాజంలో మార్పు కోసం కృషి చేస్తున్న కంటెంట్ క్రియేటర్స్‌ను ప్రోత్సహించేందుకు అవార్డులను కేంద్రం నూతనంగా ప్రవేశపెట్టింది. వీటిలో స్టోరీ టెల్లింగ్, సెలబ్రిటీ, సామాజిక మార్పు, వ్యవసాయం, సాంస్కృతిక, ట్రావెల్, పర్యావరణ పరిరక్షణ, విద్య, ఆహారం,క్రియేటివిటీ, న్యూ ఇండియా చాంపియన్,టెక్, గేమింగ్, హెరిటేజ్ ఫ్యాషన్ వంటి వివిధ రంగాల్లో ఉత్తమ కంటెంట్ అందించిన క్రియేటర్స్‌ను గుర్తించి వారికి కేంద్ర ప్రభుత్వం ఈ అవార్డులను అందిస్తోంది.




స్టోరీ టెల్లింగ్, సామాజిక మార్పు, పర్యావరణ పరిరక్షణ, విద్య, గేమింగ్‌తో సహా వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన వారిని గుర్తించి, ప్రోత్సహించడమే ఈ అవార్డుల ముఖ్య ఉద్దేశమని ప్రధాన మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

ఈ అవార్డుల కోసం 20 విభాగాల్లో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి 1.5 లక్షల నామినేషన్స్ వచ్చాయి. వారికి మద్దతుగా పది లక్షల మంది ఓటింగ్‌లో పాల్గొన్నారు. అందులోంచి 23 మందిని విజేతలుగా ఎంపిక చేశారు. వీరిలో ముగ్గురు అంతర్జాతీయ క్రియేటర్స్ ఉన్నారు. మోస్ట్ క్రియేటివ్ క్రియేటర్ అవార్డును మహిళల విభాగంలో శ్రద్ధ, పురుషుల విభాగంలో ఆర్జే రౌనాక్ అందుకున్నారు.

# రాజ్యసభకు సుధామూర్తి.. 'నారీ శక్తికి నిదర్శనం'

**న్యూఢిల్లీ:** మహిళా దినోత్సవం రోజున ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రచయిత, సామాజిక వేత్త, ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి సతీమణి సుధా మూర్తిని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాజ్యసభకు నామినేట్ చేశారు. సుధామూర్తి ఎంపికపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేస్తూ.. ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ఈ ప్రకటన చేయడం సంతోషంగా ఉందన్నారు. రాజ్యసభలో ఆమె ప్రాతినిధ్యం భారత 'నారీ శక్తి'కి శక్తివంతమైన నిదర్శమని మోదీ పేర్కొన్నారు. సామాజిక సేవలో సుధామూర్తి స్ఫూర్తిదాయక ముద్ర వేశారని కొనియాడారు. విద్య, దాతృత్వంతో సహా విభిన్న రంగాల్లో ఆమె చేసిన కృషి అపారమైనదని ప్రశంసించారు. మహిళల శక్తి, సామర్థ్యాలను చాటిచెప్పేలా ఆమె పార్లమెంట్ పదవీకాలం ఉన్నతంగా సాగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ట్విటర్‌లో పోస్టు చేశారు.

కాగా సుధామూర్తి.. భారతీయులకు పరిచయం అక్కర్లేని వ్యక్తి. టెక్ దిగ్గజం ఇన్ఫోసిస్ ఫౌండర్ నారాయణమూర్తి సతీమణిగానే కాకుండా రచయిత్రి, విద్యావేత్త సామాజిక వేత్తగా అందరికీ సుపరిచితురాలే. తన కోసం మాత్రమే కాకుండా సమాజం కోసం ఆలోచించే వారు అతి తక్కువమంది కనిపిస్తుంటారు. అలాంటి వారిలో సుధామూర్తి ముందువరుసలో ఉంటారు. వేల కోట్లకు అధినేత అయినా.. సింప్లి సిటీకి మారుపేరులా ఉంటారు. సుధామూర్తి సమాజానికి చేస్తున్న సేవలను గుర్తించి ఇటీవల భారత ప్రభుత్వం ఆమెను పద్మభూషన్ అవార్డుతో సత్కరించిన విషయం తెలిసిందే.





## ఉమెన్స్ డే కానుక: గ్యాస్ సిలిండర్ ధర భారీగా తగ్గింపు



**ఢిల్లీ:** మహిళా దినోత్సవం సందర్భంగా కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. వంట గ్యాస్ సిలిండర్ ధరను రూ.100 తగ్గించింది. ఈ మేరకు ప్రధాని మోదీ ?ట్విట్టర్ వేదికగా ఈ విషయాన్ని వెల్లడించారు. కాగా, నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ప్రధాని మోదీ శుభవార్త అందించారు. వంట గ్యాస్ సిలిండర్ ధరను రూ.100 తగ్గిస్తున్నట్టు ట్విట్టర్ వేదికగా మోదీ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ.. 'ఇది దేశవ్యాప్తంగా మిలియన్ల కుటుంబాలపై ఆర్థిక భారాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. ముఖ్యంగా మా నారీ శక్తికి ప్రయోజనం చేకూరుస్తుంది. వంట గ్యాస్ ధరను తగ్గించడంతో ఎన్నో కుటుంబాలకు మేలు జరుగుతుంది. ఇది మహిళలకు సాధికారత కల్పించేందుకు, వారికి 'ఈజ్ ఆఫ్ లివింగ్'ను అందించడానికి అనుగుణంగా ఉంటుంది' అని వ్యాఖ్యలు చేశారు.

# 41 వేల ఖాతాల్లో రూ.820 కోట్లు జమ..
# ప్రముఖ బ్యాంకులో సీబీఐ సోదాలు




యూకో బ్యాంక్‌లో గతంలో జరిగిన ఇమిడియట్ పేమెంట్ సిస్టమ్(ఐఎంపీఎస్) లావాదేవీల కుంభకోణంలో భాగంగా కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) విచారణ జరుపుతోంది. తాజాగా రాజస్థాన్, మహారాష్ట్రల్లోని 67 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించినట్లు తెలిసింది.

**అసలేం జరిగిందంటే..**

బ్యాంకులో గతేడాది నవంబరు 10-13 తేదీల మధ్య యూకో బ్యాంక్‌కు చెందిన 41 వేల మందికి పైగా ఖాతాదార్ల అకౌంట్‌ల్లోకి తప్పుగా డబ్బులు జమైనట్లు బ్యాంకు అధికారులు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఇలా జమ అయిన మొత్తం నిధుల విలువ రూ.820 కోట్లని తేల్చింది. 7 ప్రైవేటు బ్యాంకుల్లోని 14,600 ఖాతాదారుల నుంచి ఐఎంపీఎస్ లావాదేవీల ద్వారా యూకో బ్యాంకులోని 41,000కు పైగా ఖాతాదారులకు తప్పుగా నిధులు జమ అయినట్లు సీబీఐ గుర్తించింది. ఆసక్తికర విషయం ఏమిటంటే.. సంబంధిత బ్యాంకు ఖాతాల్లో మాత్రం డబ్బులు కట్ అవకుండానే, యూకో బ్యాంక్ ఖాతాదారుల అకౌంట్లలోకి డబ్బు జమైనట్లు గుర్తించారు. బ్యాంకు ఖాతాల్లో పొరపాటున నగదు జమ అయిన తేదీల్లోనే, యూకో బ్యాంకులో వేల సంఖ్య లో కొత్త ఖాతాలు తెరుచుకోవడంపై ఆరా తీస్తున్నారు. తమ ఖాతాల్లో జమ అయిన డబ్బును చాలామంది విత్‌డ్రా చేసుకున్నారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా ఇటీవల నిర్వహించిన దాడుల్లో యూకో బ్యాంకు, ఐడీఎఫ్సీకి చెందిన 130 నేరారోపణ పత్రాలు, 40 మొబైల్ ఫోన్లు, రెండు హార్డ్ డిస్కులు, ఇంటర్నెట్ డాంగుల్‌ను ఫోరెన్సిక్ విశ్లేషణ కోసం సీజ్ చేసినట్లు సీబీఐ తెలిపింది.

## విమానం టేకాఫ్ అయిన క్షణాలకే ఊడిపోయిన టైర్




అమెరికాలోని ఓ విమానాశ్రయంలో అనూహ్య ఘటన చోటుచేసుకుంది. విమానం టేకాఫ్ అయిన కొన్ని నిమిషాలకే దాని టైర్ ఊడిపోయింది. అయితే అదృష్టవశాత్తు ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. వివరాలు.. శాన్ ఫ్రాన్సిస్కో విమానాశ్రయం నుంచి జపాన్‌కు చెందిన యునైటెడ్ ఎయిర్ లైన్స్ విమానం బయలుదేరింది. విమానంలో 235 ప్రయాణికులు, 14 మంది సిబ్బంది ఉన్నారు. అయితే టేకాఫ్ అయిన కొద్ది క్షణాలకే విమానం ఎడమవైపు ఉన్న ఓ టైర్ ఊడిపోయింది. అయితే అదృష్టవశాత్తు ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. విమానం నుంచి టైర్ ఊడిపోతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అయితే విమానంలో ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగలేదని ఎయిర్‌పోర్టు అధికారులు తెలిపారు. ఘటనపై ఎయిర్‌లైన్స్ సంస్థ కూడా స్పందించింది. ఇలాంటి సందర్భాల్లో సురక్షితంగా ల్యాండయ్యేలా విమానాన్ని డిజైన్ చేసినట్లు వెల్లడించింది. అయితే ఊడిన విమానం టైర్ శాన్ ఫ్రాన్సిస్కో విమానాశ్రయంలోని ఎంప్లాయిస్ పార్కింగ్ ప్రదేశంలో ఉన్న కార్లపై పడింది. దీంతో పలు కార్లు ధ్వంసమయ్యాయి

## మే 10 తర్వాత మాల్దీవుల భూభాగంపై విదేశీ దళాలు ఉండొద్దు



మాలె: డ్రాగన్ కంట్రీ చైనా అండతో మాల్దీవుల ప్రభుత్వం భారత వ్యతిరేక కార్యక్రమాలను వేగవంతం చేస్తోంది. మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జు మరోసారి భారత వ్యతిరేకతను వెళ్లగక్కారు. క్రమంలో మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. మాల్దీవులకు భారత్ అందజేసిన హెలికాప్టర్, దాన్ని నిర్వహిస్తున్న సిబ్బందిపై పూర్తి నియంత్రణను తమ చేతుల్లోకి తీసుకుంటున్నట్లు మాల్దీవుల జాతీయ రక్షణ దళం ప్రకటించింది. వివరాల ప్రకారం.. మాల్దీవుల ప్రభుత్వం భారత్‌కు వ్యతిరేకంగా మరో నిర్ణయం తీసుకుంది. చైనా అండతో భారత వ్యతిరేక చర్యలకు పదునుపెడుతోంది. ఈ క్రమంలో ఇప్పటికే తమ భూభాగం నుంచి భారత సైనికులను పంపించేయాలని నిర్ణయించగా తాజాగా మరో ముందడుగు వేసింది. భారత్ అందజేసిన హెలికాప్టర్, దాన్ని నిర్వహిస్తున్న సిబ్బందిపై పూర్తి నియంత్రణను తమ చేతుల్లోకి తీసుకుంటున్నట్లు మాల్దీవుల జాతీయ రక్షణ దళం ఓ ప్రకటనలో పేర్కొంది. ఇక, భారత దళాల ఉపసంహరణపై చర్చలు కొనసాగుతున్నాయని ఎంఎన్‌డీఎఫ్‌లోని ప్లాన్స్, పాలసీ, రీసోర్సెస్ విభాగం డైరెక్టర్ కర్నల్ అహ్మద్ ముజుథబ మహమ్మద్ తెలిపారు. మే 10 తర్వాత మాల్దీవుల భూభాగంపై విదేశీ దళాలు ఉండొద్దని అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు ఆదేశించినట్లు గుర్తుచేశారు. దీంతో, సైనిక సిబ్బంది నుంచి ఆ కేంద్రాల బాధ్యతలను చేపట్టేందుకు భారత్ నుంచి పౌర సిబ్బందితో కూడిన మరో బృందం అక్కడికి చేరుకుంది. కాగా, మాల్దీవుల్లో భారత్ మూడు వైమానిక కేంద్రాలను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.

## రెండో లిస్ట్‌లో అయినా గడ్కరీ పేరు ఉంటుందా? ఫడ్నవిస్ ఏం చెప్పారంటే..



మహారాష్ట్రలో అధికార కూటమి లోక్‌సభ ఎన్నికల్లో సీట్ల పంపకం ఒప్పందం కుదిరిన తర్వాత బీజేపీ అభ్యర్థుల జాబితాలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పేరు మొదటి స్థానంలో ఉంటుందని మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ అన్నారు. బీజేపీ విడుదల చేసిన అభ్యర్థుల మొదటి జాబితాలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పేరు లేకపోవడం తెలిసిందే. నాగ్‌పూర్‌లో ఫడ్నవీస్ విలేకరులతో మాట్లాడుతూ.. శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ థాకరే ప్రతిపక్షాల మహా వికాస్ అఘాడి (ఎంవీఏ) నుండి గడ్కరీకి లోక్‌సభ టిక్కెట్‌ను ఆఫర్ చేయడంపై విరుచుకుపడ్డారు.

"గడ్కరీ మా ప్రముఖ నాయకుడు. ఆయన నాగ్‌పూర్ నుండి పోటీ చేస్తారు. అభ్యర్థుల (బీజేపీ) మొదటి జాబితా విడుదలైనప్పుడు మహాయుతి భాగస్వాముల మధ్య (బీజేపీ, ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సీపీ) చర్చలు జరగలేదు. ఈ చర్చలు పూర్తవ్వగానే గడ్కరీ పేరే ముందుగా (అభ్యర్థుల జాబితాలో) వస్తుంది" అని ఫడ్నవీస్ పేర్కొన్నారు. "ఉద్ధవ్ థాకరే సొంత పార్టీనే చితికిపోయింది. గడ్కరీ వంటి జాతీయ స్థాయి నాయకుడికి అటువంటి పార్టీ అధినేత ఆఫర్ ఇవ్వడం అనేది స్థాయిలేని వ్యక్తి అమెరికా అధ్యక్ష పదవిని ఆఫర్ చేయడం లాంటిది" అన్నారు. కాగా గురువారం జరిగిన ర్యాలీలో ఉద్ధవ్ థాకరే మాట్లాడుతూ నితిన్ గడ్కరీ మహారాష్ట్ర పౌరుషాన్ని చూపించాలని, ఢిల్లీ ముందు తల వంచేందుకు బదులుగా రాజీనామా చేయాలని అన్నారు. తాము ఆయన్ను ఎంవీఏ తరఫున అభ్యర్థిగా ఎన్నుకుంటామని థాకరే చెప్పారు.

## ఎన్నికల యుద్ధంలోకి ప్రధాని మోదీ



**ఢిల్లీ:** లోక్‌సభ ఎన్నికల యుద్ధానికి ప్రధాని మోదీ సిద్ధం అవుతున్నారు. 370 సీట్లలో ఘనవిజయమే లక్ష్యంగా ఆయన ప్రచారాన్ని హోరెత్తించనున్నారు.

ఆయనతోపాటు బీజేపీ అగ్ర నేతలు దేశంలోని అనేక రాష్ట్రాల్లో ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. మార్చి 25న హోలీ పండగ ముగిశాక మోదీ ప్రచార బరిలో దిగే అవకాశం ఉంది. ఎన్నికల సభలతో పాటు చాలా చోట్ల రోడ్ షోలు నిర్వహించే అవకాశం ఉంది. దేశవ్యాప్తంగా 150 సభలు, రోడ్ షోలు నిర్వహించేలా బీజేపీ నాయకత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. దక్షిణ భారత్‌లో 35 - 40 సభలు, ర్యాలీలు, అసోంలో 1- 2సభలు, యూపీలో 15 కంటే ఎక్కువ సభలు, రోడ్ షోలు మిగిలిన రాష్ట్రాల్లో ప్రాధాన్యత క్రమంలో సభలు నిర్వహించనున్నారు. ప్రధాని మోదీ వారణాసిలో నామినేషన్ సమర్పించిన అనంతరం అక్కడే రోడ్ షో నిర్వహించేలా బీజేపీ ఏర్పాట్లు చేస్తోంది. మోదీతో సహా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా యూపీ సహా దేశవ్యాప్తంగా ప్రచారం నిర్వహిస్తారు. మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్, అసోం సీఎం హేమంత్ బిస్వ శర్మ యూపీ, బిహార్‌లో ప్రచారంలో పాల్గొంటారు. ఏకకాలంలో అనేక ప్రాంతాలను చుడుతూ.. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించాలని బీజేపీ భావిస్తోంది.

# శివోహం... శివోహం



**విజయవాడ/హైదరాబాద్ :** తెలుగు రాష్ట్రాల్లో శివరాత్రి శోభతో ఆలయాలు కిటకిటలాడుతున్నాయి. భక్తులు తెల్లవారు జాము నుంచే శివయ్య దర్శనానికి పోటెత్తారు. పండుగ సందర్భంగా ఆలయాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. శ్రీశైలం, శ్రీకాళహస్తి, వేములవాడ, కీసర రామలింగేశ్వర ఆలయం, వేయిస్తంభాల గుడి, కోటిపల్లి, ద్రాక్షారామం, కాళేశ్వరం, చెర్వుగట్టు లింగమంతుల ఆలయాలకు భక్తులు భారీగా తరలివచ్చారు. శివయ్యకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. గోదావరి నదీ తీరాల్లో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. శ్రీకాళహస్తి ఆలయంలో గురువారం అర్ధరాత్రి దాటాక భక్తులను దర్శనానికి అనుమతించారు. శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. శ్రీశైలంలో నేడు పాగాలంకరణ, కల్యాణోత్సవం నిర్వహించనున్నారు. శివనామస్మరణతో శ్రీగిరి క్షేత్రం మార్మోగుతోంది. మరోవైపు, మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు సైతం వైభవంగా సాగుతున్నాయి. ఈ నెల 11 వరకూ ఈ ఉత్సవాలు సాగనున్నాయి. శ్రీశైలంలో స్వామి, అమ్మవార్ల దర్శనానికి 4 గంటల సమయం పడుతోంది. శుక్రవారం రాత్రి 12 గంటలకు స్వామి వారి కల్యాణం నిర్వహించనున్నారు. ఏపీలోని బాపట్ల జిల్లా చినగంజాం మండలం సోపిరాల, కొత్తపాలెం శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వామి దర్శనానికి ఉదయం నుంచే పోటెత్తారు. అటు, కోనసీమ జిల్లాలోని పంచారామ క్షేత్రం ద్రాక్షారామంలో భక్తుల రద్దీ నెలకొంది. కాకినాడ జిల్లా సామర్లకోటలోని శ్రీ చాళుక్య కుమార రామ భీమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు ఇబ్బంది లేకుండా ఆలయ సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు.

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వరంగల్ లోని వెయ్యి స్తంభాల ఆలయంలో కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి రుద్రేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేయి స్తంభాల కళ్యాణ మండపంలో నిర్వహించిన శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో కిషన్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. సుమారు 17 ఏళ్ల తర్వాత పునః నిర్మించిన వేయి స్తంభాల గుడి కళ్యాణ మండపాన్ని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. అటు, వేములవాడ రాజన్న సన్నిధి భక్త జన సంద్రంగా మారింది. మూడు రోజుల జాతర సందర్భంగా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గురువారం సాయంత్రం తితిదే స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించింది. వరంగల్ నగరంలోని సిద్ధేశ్వరాలయం, కురవి వీరభద్రేశ్వర స్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. అయినవోలు మల్లికార్జున స్వామి ఆలయం, పాలకుర్తి సోమేశ్వరాలయాల్లోనూ భక్తుల రద్దీ నెలకొంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరంలో ఉదయం నుంచే స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించి గోదారి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నల్గొండ జిల్లాలోని పానగల్లు ఛాయా, పచ్చల సోమేశ్వర ఆలయాల్లోనూ భక్తులు స్వామిని దర్శించి మారేడు దళాలతో పూజించారు. సూర్యాపేట పిల్లలమర్రి, మేళ్లచెర్వు స్వయంభు శంభు లింగేశ్వర ఆలయాల్లో శివరాత్రి శోభ సంతరించుకుంది. చెర్వుగట్టు పార్వతీజడల రామలింగేశ్వర స్వామి, వాడపల్లి అగస్తేశ్వర స్వామి ఆలయాల్లోనూ ఉదయం నుంచే ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఖమ్మం జిల్లాలోని గుంటి మల్లన్న, తీర్థాల, కూసుమంచి, పెనుబల్లి, మధిరల్లోని శివాలయాలకు భక్తులు పోటెత్తారు.

# కాంగ్రెస్ తొలి జాబితా విడుదల..

-మొదటి పేజి తరువాయి

షెట్కార్, చేవెళ్ల నుంచి సునీతా మహేందర్ రెడ్డి, నల్గొండ నుంచి కుందూరు రఘువీర్ రెడ్డి, మహబూబాబాద్ నుంచి బలరాం నాయక్ పేర్లను ఖరారు చేసింది. ఇదివరకే మహబూబ్ నగర్ లోక్ సభ స్థానం నుంచి వంశీచంద్ రెడ్డిని ప్రకటించింది. దీంతో మొత్తం ఐదు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించినట్లయింది.

ఛత్తీస్‌గఢ్ నుంచి 6, కర్ణాటక నుంచి 6, కేరళ నుంచి 15, మేఘాలయ నుంచి రెండు, నాగాలాండ్ నుంచి ఒకటి, సిక్కిం నుంచి ఒకటి, తెలంగాణ నుంచి నాలుగు, త్రిపుర నుంచి ఒక స్థానంలో అభ్యర్థులను ప్రకటించింది. కేరళలోని వయనాడ్ నుంచి మరోసారి రాహుల్ గాంధీ బరిలోకి దిగుతున్నారు. కర్ణాటకలోని శివమొగ్గ నుంచి గీతా శివరాజ్ కుమార్‌కు టిక్కెట్ ఇచ్చింది. గురువారం ఏఐసీసీ కార్యాలయంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేతలు సోనియా గాంధీ, కేసీ వేణుగోపాల్‌ల నేతృత్వంలో పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశమైంది. తెలంగాణ నుంచి సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, తెలంగాణ ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీ తదితరులు



ఈ భేటీలో పాల్గొన్నారు.

శుక్రవారం సాయంత్రం ఢిల్లీ నుంచి రిలీజ్ అయిన ఫస్ట్ లిస్ట్‌లో .. జహీరాబాద్ సురేష్ కుమార్ షెట్కార్, నల్లగొండ కందూరు రఘువీర్‌రెడ్డి, చేవెళ్ల సునీతా మహేందర్‌రెడ్డి, మహబూబాద్ నుంచి బలరాం నాయక్ పేర్లు ఉన్నాయి. ఇక కాంగ్రెస్ తొలి జాబితాలో హోల్డ్‌లో ఉంచిన స్థానాల్లో మహబూబ్ నగర్ పార్లమెంటరీ స్థానం కూడా ఉంది. మహబూబ్ నగర్ నుంచి అభ్యర్థిగా వంశీ చంద్ రెడ్డి పేరును టీపీసీసీ చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ప్రకటించారు. అయినప్పటికీ వంశీ పేరును ఏఐసీసీ హోల్డ్‌లో ఉంచడం గమనార్హం.

మరోవైపు ఆ పార్టీ కీలక నేత, మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ వయనాడ్ నుంచే పోటీ చేయబోతున్నారు. అలాగే కన్నడ హీరో శివరాజ్ కుమార్ భార్య గీతకు శివమొగ్గ టికెట్‌ను కేటాయించింది ఏఐసీసీ. కిందటి ఏడాదే ఆమె కాంగ్రెస్‌లో చేరారు. ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం భూపేష్ బాఘేల్‌ను.. రాజ్‌నంద్‌గావ్ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేయించబోతోంది కాంగ్రెస్. కేసీ వేణుగోపాల్ మరికాసేపట్లో ప్రెస్ మీట్ నిర్వహించి తొలి జాబితాను అధికారికంగా ప్రకటించే ఛాన్స్ ఉంది.

## గులాబీ సైన్యంలో నైరాశ్యం

హైదరాబాద్

తెలంగాణలో రాజకీయా పరిణామాలు వేగంగా మారుతున్నాయి. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్‌ను 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఓడించారు. తమకు తిరుగులేదని భావించిన గులాబీ నేతలకు షాక్ ఇచ్చారు. దీంతో ఆ పార్టీ నేతలు పూర్తిగా డీలా పడ్డారు. అయితే ఓటమిని సమీక్షించుకోకుండా.. అధికార కాంగ్రెస్ తప్పుడు హామీలే తమ ఓటమికి కారణమని తమ ఓటమికి కూడా కాంగ్రెస్‌నే బీఆర్ఎస్ బాధ్యుల్ని చేస్తోంది. అదే పార్టీ శ్రేణులకు రుచించడం లేదు.ఎన్నికల ఓడిపోయిన వారం పది రోజుల్లోనే కేసీఆర్ తన ఫాం హౌస్‌లో జారిపడ్డాడు. తుంటి ఎముక విరిగింది. దీంతో మూడు నెలలు బయటకు రాలేదు. దీంతో క్యాడర్‌లో మరింత నిరుత్సాహం నెలకొంది. ఇప్పుడిప్పుడే కేసీఆర్ బయటకు వస్తున్నారు. కానీ ఆయన కారును పార్లమెంటు ఎన్నికల రేసులో నిలిపే అవకాశం కనిపించడం లేదు.అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, పార్లమెంటు ఎన్నికల్లో కూడా పుంజుకునే పరిస్థితి బీఆర్ఎస్‌లో కనిపించడం లేదు. దీంతో కీలక నేతలు, మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలతోపాటు సిట్టింగ్ ఎంపీలు ఇప్పటికే చాలా మంది పార్టీ మారారు. ఎమ్మెల్యేలు పార్లమెంట్ ఎన్నికల తర్వాత జంప్ అయ్యే అవకాశం కనిపిస్తోంది. అయితే వారిని ఆపే ప్రయత్నం గులాబీ నేతలు కనీసం చేయడం లేదు. ఇది కూడా క్యాడర్‌లో నిరుత్సాహానికి కారణమవుతోంది.ఇక ఇటీవల కేసీఆర్ పార్టీ ముఖ్య నేతలతో పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. నలుగురు ఎంపీ అభ్యర్థులను కూడా ప్రకటించారు. అయితే ఈ సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశమయ్యాయి. క్యాడర్‌లో జోష్ నింపేందుకు చెప్పిన మాటలు బూమరాంగ్ అయినట్లు కనిపిస్తోంది. 'ఎన్టీఆర్ అంతటి నేతకే తప్పలేదు మనమెంత' అని కేసీఆర్ వ్యాఖ్యానించారు. అంటే కేసీఆర్ పూర్తిగా చేతులు ఎత్తేశారా అన్న అనుమానం క్యాడర్‌లోకి వెళ్లింది. కానీ కేసీఆర్ ఉద్దేశం తాత్కాలికమే అని, కానీ అది క్యాడర్‌కు కరెక్టుగా కన్వే కాలేదు..చంద్రశేఖర్‌రావు గురువు చంద్రబాబు నాయకుడు. 40 ఏళ్లుగా రాజకీయాల్లో ఉంటున్నాడు. ఎన్ని ఆట్లు ఎదురైనా పడిలేనిన కెరటంలా ఓడినా.. మళ్లీ గెలుస్తున్నాడు. ఓడినప్పుడు కుంగిపోవడం లేదు. కసిగా పనిచేస్తున్నారు. క్యాడర్ చేజారకుండా చూసుకుంటున్నారు. వైఎస్సార్ హయాంలో రెండుసార్లు ఓడిపోయారు. తర్వాత 2014 పార్టీని అధికారంలోకి తెచ్చారు. 2019లో జగన్ చేతిలో ఓడిపోయారు. 2024లో మళ్లీ అధికారమే లక్ష్యంగా కసిగా పనిచేస్తున్నారు. 74 ఏళ్ల వయసులో జగన్ జైల్లో పెట్టినా కుంగిపోలేదు. కానీ, కేసీఆర్ ఒక్క ఓటమికే పూర్తిగా కుంగిపోయినట్లు కనిపిస్తున్నారు. అదే ఆ పార్టీకి మైనస్‌గా మారుతోంది.ఇప్పటికైనా కేసీఆర్ వేదాంతం మాటలు వీడి.. చంద్రబాబు తరహాలో పడిలేచిన కెరటంగా పార్టీని కాపాడుకుని, వచ్చే ఎన్నిల్లో అధికారంలోకి రావడానికి ప్రయత్నించాలని పొలిటికల్ ఎనలిస్టులు సూచిస్తున్నారు. అలాకాకుండా నైరాశ్యంలో ఉంటే.. పార్టీ ఉనికే ప్రశ్నార్థకం అవుతుందని హెచ్చరిస్తున్నారు.

## బీఆర్ఎస్ నేత సీతారామ్ నాయక్ ఇంటికి కిషన్ రెడ్డి... పార్టీలోకి ఆహ్వానం

**మహబూబాబాద్ లోక్ సభ సీటు తనకు ఇవ్వకపోవడంతో బీఆర్ఎస్‌పై సీతారామ్ నాయక్ అసంతృప్తి**

**నేడు హన్మకొండలోని సీతారామ్ నాయక్ ఇంటికి వెళ్లిన కిషన్ రెడ్డి**

**సీతారామ్ నాయక్ వంటి మంచి వారిని పార్టీలోకి తీసుకుంటామన్న కిషన్ రెడ్డి**

**పార్టీలోకి వస్తారా? రారా? అనేది ఆయన ఇష్టమని వ్యాఖ్య**

**జలగం వెంకట్రావుతో మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి భేటీ**



బీఆర్ఎస్ నేత, మాజీ ఎంపీ సీతారామ్ నాయక్‌తో బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి శుక్రవారం భేటీ అయ్యారు. కిషన్ రెడ్డి శుక్రవారం హన్మకొండలోని బీఆర్ఎస్ నేత ఇంటికి వెళ్లారు.

మహబూబాబాద్ లోక్ సభ స్థానం నుంచి బీఆర్ఎస్ పోటీ చేసే అవకాశం ఇవ్వకపోడవంతో సీతారామ్ నాయక్ అసంతృప్తితో ఉన్నారు. ఇదే సమయంలో ఆయనను కలిసిన కిషన్ రెడ్డి... బీజేపీలోకి ఆహ్వానించారు. భేటీ అనంతరం కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... తాను వర్సిటీ ప్రారంభోత్సవానికి వచ్చానని, అలాగే సీతారామ్ నాయక్‌ను కలిసేందుకు వచ్చానని తెలిపారు. ఎందుకంటే గిరిజన వర్సిటీ కోసం గతంలో ఆయన ప్రయత్నం చేశారని గుర్తు చేశారు. మంచివారు ఎవరు బీజేపీలోకి వచ్చినా స్వాగతిస్తామన్నారు. సీతారామ్ వంటి వారిని తీసుకోవడానికి తమకు ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. బీజేపీలోకి వస్తారా? రారా? అన్నది ఆయన తేల్చుకోవాలన్నారు. బీఆర్ఎస్ మహబూబాబాద్ నుంచి మాలోత్ కవితకు మరోసారి అవకాశం ఇచ్చింది. ఈ సీటుపై ఆశలు పెట్టుకున్న సీతారామ్ నాయక్ తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.

**జలగం వెంకట్రావుతో కిరణ్ కుమార్ రెడ్డి భేటీ**

ఖమ్మం జిల్లాకు చెందిన కీలక నేత జలగం వెంకట్రావుతో ఏపీ బీజేపీ నేత, మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి సమావేశమయ్యారు. ఆయనను బీజేపీలోకి ఆహ్వానించినట్లుగా తెలుస్తోంది. బీజేపీ నుంచి ఖమ్మం లోక్ సభ సీటును ఆఫర్ చేసినట్లుగా తెలుస్తోంది. ఇందుకు జలగం వెంకట్రావు కూడా సానుకూలంగా స్పందించినట్లుగా తెలుస్తోంది.

## ఆ పార్టీ నేతలే టార్గెట్‌గా..




-మొదటి పేజి తరువాయి

అయిపోయారు. కాకతీయ యూనివర్సిటీలో ప్రొఫెసర్ అయిన సీతారాం నాయక్.. 2014 లోక్‌సభ ఎన్నికల్లో అప్పటి కేంద్రమంత్రి బలరాం నాయక్‌ను ఓడించారు. అయితే గత ఎన్నికల్లో కేసీఆర్ చెప్పడంతో ఆయన పోటీకి దూరంగా ఉన్నారు. ఆ స్థానంలో రెడ్యా నాయక్ తనయ, మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే కవిత మాలోత్‌కు బీఆర్ఎస్‌కు టికెట్ ఇవ్వగా.. ఆమెనెగ్గారు. ఈసారి ఎలాగైనా టికెట్ దక్కుతుందనే ఆశతో ఉన్న సీతారాం నాయక్‌కు అధిష్టానం ప్రకటన తీవ్ర అసంతృప్తి కలిగించింది. దీంతో తమ పార్టీలో చేర్చుకుని సీతారాం నాయక్‌కు ఎంపీ టికెట్ ఆఫర్ చేసే యోచనలో బీజేపీ ఉన్నట్లు స్పష్టమవుతోంది.

"సీతారాం నాయక్ లాంటి వాళ్లు బీజేపీలోకి వస్తే కాదంటామా?.. బీజేపీలో చేరాలన్నది ఇక ఆయనే నిర్ణయించుకోవాలి'.. సీతారాం నాయక్‌ను కలిసిన అనంతరం కిషన్‌రెడ్డి చెప్పిన మాటలివి. "బీఆర్ఎస్ కోసం అహర్నిశలు శ్రమించా. కానీ, అధిష్టానం పట్టించుకోలేదు. బీజేపీ నుంచి చేరాలనే ప్రతిపాదన వచ్చింది. కార్యకర్తలతో చర్చించి త్వరలో నిర్ణయం ప్రకటిస్తా" అని మీడియాకు సీతారాం నాయక్ తెలిపారు. ఇక.. గులాబీ జెండా పట్టుకునే నాధుడే లేని రోజుల్లో ఆయన ఖమ్మంలో ఆ పార్టీ తరఫున గెలిచిన ఏకైక వ్యక్తి జలగం వెంకటరావు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఐదవ ముఖ్యమంత్రి అయిన జలగం వెంగళరావు తనయుడే ఈయన. అయితే కాలక్రమేణ రాజకీయాలు ఆయన్ని బీఆర్ఎస్‌కు దూరం చేశాయి. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో మరో పార్టీ తరఫున పోటీ చేసినా.. రెండో స్థానానికే పరిమితం అయ్యారాయన. దీంతో ఆయన్ని బీజేపీలోకి తీసుకుని ఖమ్మం ఎంపీ టికెట్ ఆఫర్ చేయాలని బీజేపీ భావిస్తోంది. బీజేపీ నేత, మాజీ సీఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి జలగంను కలిసి బీజేపీలోకి ఆహ్వానించగా.. ఆయన సుముఖత వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. వీళ్లతోపాటు.. మరికొందరు బీఆర్ఎస్ నేతలతోనూ బీజేపీ సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం.

## ఇక ఏటా జాబ్ క్యాలెండర్!



-మొదటి పేజి తరువాయి

పరీక్షలకు సిద్ధమయ్యేందుకు అవకాశం ఉంటుంది. ప్రస్తుతం టీఎస్‌పీఎస్సీ ఆధ్వర్యంలో ప్రామాణిక రాష్ట్రస్థాయి ముసాయిదా జాబ్ క్యాలెండర్‌ను సిద్ధం చేస్తున్నారు. దీన్ని త్వరలోనే ప్రభుత్వ అనుమతి కోసం పంపించనుంది. ప్రభుత్వం అనుమతి వచ్చిన వెంటనే.. ఈ ఏడాది నుంచే జాబ్ క్యాలెండర్ అమల్లోకి వచ్చే అవకాశం ఉంది.

యూపీఎస్సీ, ఎస్ఎస్‌సీ, కేరళ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తరహాలో ఏటా తెలంగాణలో కూడా రాష్ట్ర జాబ్ క్యాలెండర్ విధానాన్ని అమల్లోకి తీసుకువస్తామని కొత్త ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించింది. ముందుగా ప్రకటించిన ప్రకారంగా ఆయా విభాగాల్లోని రాష్ట్రస్థాయి ఉద్యోగాలకు ప్రామాణిక జాబ్ క్యాలెండర్ సిద్ధం చేయాలని టీఎస్‌పీఎస్సీ నిర్ణయించింది. జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన తరువాత ఏ నెలలో ఏ నోటిఫికేషన్ ఇస్తారు.. ఏయే నెలల్లో పరీక్షలు జరుగుతాయి.. నియామక ప్రక్రియ ఎప్పుడు పూర్తవుతుందనే విషయాలను అందులో స్పష్టంగా తెలియజేస్తారు. జాబ్ క్యాలెండర్‌లో ఇచ్చిన తేదీల మేరకు ఆయా గడువు తేదీల్లోగా నియామకాలు పూర్తవుతాయి. దీనిపై ప్రభుత్వ విభాగాధిపతుల సలహాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తీసుకుంటోంది. సర్వీసు నిబంధనలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయడంతోపాటు, ఖాళీల గుర్తింపు, ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకోవడంలో ఎదురయ్యే ఇబ్బందులు వంటి తదితర అంశాలను తెలుసుకుంటోంది. జాబ్ క్యాలెండర్ అమల్లోకి వస్తే.. టీఎస్‌పీఎస్సీ, పోలీసు, గురుకుల, వైద్యఆరోగ్య నియామక బోర్డుల నుంచి యేటా ఉద్యోగ ప్రకటనలు వెలువడే అవకాశం ఉంది.

## ప్రజాపాలనలో మహిళల భాగస్వామ్యం పెరిగింది

-మొదటి పేజి తరువాయి

వినూత్న కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. మహిళలకు అండగా ఉండేలా తమ ప్రభుత్వం మరిన్ని కొత్త పథకాలు అందుబాటులోకి తెస్తుందన్నారు. మహిళా సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం తప్పకుండా దేశమందరి దృష్టిని ఆకర్షిస్తుందనే నమ్మకం ఉందని సీఎం అన్నారు.

## మహిళా వ్యతిరేక ప్రభుత్వంగా రేవంత్ సర్కార్: ఎమ్మెల్సీ కవిత ఫైర్




**హైదరాబాద్:** మహిళా వ్యతిరేక ప్రభుత్వంగా కాంగ్రెస్ రేవంత్ ప్రభుత్వం మారుతోందని ఘాటు వ్యాఖ్యలు చేశారు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత. ఉద్యోగాలు ఇస్తామని చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కానీ, జీవో–3 తీసుకువచ్చి ఉద్యోగాల్లో మహిళలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. కాగా, ఎమ్మెల్సీ కవిత ఈరోజు ఇందిరా పార్క్ వద్ద భారత్ జాగృతి ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు జరుగుతున్న అన్యాయం, జీవో–3 రద్దు డిమాండ్ చేయాలని ధర్నాకు దిగారు. ఈ కార్యక్రమంలో భారత్ జాగృతి శ్రేణులు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. రాజ్యాంగం వచ్చిన తర్వాత మహిళల కోసం అనేక చట్టాలు చేసుకుంటూపోతున్నాం. మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్లు ఉన్నాయి. తెలంగాణ వచ్చాక మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు పోలీస్ శాఖలో కల్పిస్తున్నాం. ప్రతీ యూనివర్సిటీలో మహిళల సంఖ్య పెరిగింది. పోటీ పరీక్షల్లో మహిళలే టాప్ వస్తున్నారు. 33 శాతం మహిళా రిజర్వేషన్లు కావాలనే కేసీఆర్ కోరారు. ఉద్యోగాలు ఇస్తామని చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కానీ, జీవో–3 తీసుకొచ్చి ఉద్యోగాల్లో మహిళలకు అన్యాయం జరిగేలా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. ప్రభుత్వం తెచ్చిన జీవో–3 వల్ల మహిళలకు కేవలం 12 శాతం మాత్రమే ఉద్యోగాలు వస్తాయి. మహిళా వ్యతిరేక ప్రభుత్వంగా రేవంత్ ప్రభుత్వం మారుతోంది. ప్రజలను కలవడంలేదని కేసీఆర్‌ను విమర్శించిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడు ఆయనెందుకు ప్రజలకు కనపడటం లేదు. ఆయన ఢిల్లీ నేతలనే మాత్రమే కలుస్తారు. తెలంగాణ ప్రజలను రేవంత్ కలవడు అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## సనా ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

**వాస్తవ నేస్తం,కోదాడ:** పట్టణంలోని సనా ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను కళాశాల చైర్మన్ నజీరుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించి నటువంటి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నటువంటి కోదాడ మున్సిపల్ చైర్పర్సన్ సామినేని ప్రమీల రమేష్ కేక్ కట్ చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ పురుషులతో పాటుగా మహిళలు సమానంగా అన్ని రంగాలలో రాణిస్తున్నారు అన్నారు. సృష్టికి మూలం మహిళా అని మహిళలు విద్య ఉద్యోగ రాజకీయ సామాజిక ఆర్థికంగా ఎదగాలని. మహిళా ఇంటికే పరిమితం కాదని మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధించగలుగుతారని మహిళలపై జరుగుతున్న అన్యాయాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రతి ఆడపిల్ల తల్లిదండ్రుల చెప్పిన మాట విని నడుచుకోవాలని అన్నారు. మహిళలు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని విద్యార్థులు చదువు అనే ఆయుధంతో సమాజంలో ఎదిగి అన్ని రంగాలలో ఎదగాలని అన్నారు. ఆనాడు రుద్రమదేవి దండయాత్రలో తమ రాజ్యాలనే కాపాడి మహిళపై జరుగుతున్న అన్యాలను ఎదిరించింది పోరాడింది ఒక మహిళగా అని మనం గుర్తు పెట్టుకోవాలని అలా మన మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధించగలుగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ నజీరుద్దీన్, ప్రిన్సిపాల్ డాక్టర్. నాగ ప్రసాద్, ఉమెన్స్ గ్రీవెన్స్ సెల్ ఇంచార్జ్ మహర్నిసా, వివిధ విభాగాధిపతులు రఫియా, సుల్తానా, పావని, అనూష, హర్షియా తదితరులు పాల్గొన్నారు.




## శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు

**బ్రహ్మేశ్వరాలయంలో ఎస్సై ప్రత్యేక పూజలు**

**వాస్తవ నేస్తం,లోకేశ్వరం:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గోదావరి నది తీరాన గల పురాతన బ్రహ్మేశ్వరాలయం తో పాటు మండల కేంద్రంలోని లోకేశ్వరాలయం అబ్దుల్లాపూర్ గ్రామంలోని మార్కండేయ ఆలయంలో మండలంలోని ఆయా గ్రామాల్లో గల శివాలయాల్లో శుక్రవారం రోజు భక్తులు శివనామ స్మరణతో మారుమోగాయి ఉదయం నుండి బ్రహ్మేశ్వరాలయ సమీపంలో గల గోదావరి నదిలో భక్తులు స్నానాల ఆచరించి బ్రహ్మేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు లోని లోకేశ్వరాలయంలో వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు లోకేశ్వరం పోలీస్ స్టేషన్లో ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన కే రాజు బ్రహ్మేశ్వర ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు గోదావరి నదిలో స్నాన ఆచరించే భక్తులు జాగ్రత్తగా ఉండాలని లోతైన నీటిలోకి వెళ్లొద్దని సూచించారు ఆలయ ఆవరణలో భక్తులు రావడంతో ఎవరికి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు ఆలయానికి స్థానిక భక్తులే కాకుండా పరుగు రాష్ట్రమైన మహారాష్ట్ర నుండి సైతం అధిక సంఖ్యలో భక్తులు బ్రహ్మేశ్వరాలయాన్ని సందర్శించుకున్నారు ఉదయం నుండి శివపార్వతుల కళ్యాణం క్షీర అభిషేకం పులాభిషేకం తదితర అభిషేకాలను వేద పండితుల ద్వారా నిర్వహించారు శివాలయాల వద్ద భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు ఆయా గ్రామాలకు చెందిన గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు మంచినీరు టెంట్లు తదితర సౌకర్యాలను కల్పించారు రాత్రిపూట జాగరణ కార్యక్రమంలో భాగంగా ఆలయాల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు శనివారం రోజు బ్రహ్మేశ్వరాలయంలో కేశ్వరాలయం మార్కండేయలయం ఆయా గ్రామాల వద్ద శివ లయాలలో అన్న ధాన కార్యక్రమాలు నిర్వహించారు.



## వైభవోపేతంగా గోవిందమాంబ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణం

**– శివ నామస్మరణతో మారుమోగిన శైవ క్షేత్రాలు**





**వాస్తవ నేస్తం,కోదాడ:** పట్టణంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో శుక్రవారం జగన్మాత శ్రీ గోవిందమాంబ, జగద్గురు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణము దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా స్వామి వారి ఉత్సవ విగ్రహాలకు పంచామృతలతో అభిషేక కార్యక్రమాలు నిర్వహించి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన కళ్యాణ మండపంలో వేదపండితులు కళ్యాణతంతు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆలయంలో మహిళలు కుంకుమ పూజలు నిర్వహించరు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కాగా అదే ఆలయంలో ఉన్న కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తులు ఉదయం తెల్లవారుజాము నుండే పెద్ద ఎత్తున పాల్గొని పరమేశ్వరునికి అభిషేకాలు నిర్వహించారు. శివనామస్మరణ తో భక్తులు శివలింగాన్ని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు జూకూరి అంజయ్య, ప్రధాన కార్యదర్శి కోట తిరుపతయ్య, జాయింట్ సెక్రటరీ ఎన్. వి. చారి, దేవరశెట్టి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

**కోవిడ్ వేల మహిళా ఉద్యోగిణులు సేవలు మరువలేనివి**

**వాస్తవం నేస్తం,కోదాడ:** వాసవి క్లబ్ సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళా వైద్యులు, నర్సులను, సిబ్బందిని శాలువా పూల బొకేతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కోవిడ్ విజృంభించిన సమయంలో మహిళా ఉద్యోగులు ధైర్యంగా ముందుండి సేవలందించారని వారి సేవలను కొనియాడారు.నేడు సమాజంలోపురుషులతో సమానంగా మహిళ లు అన్ని రంగాల్లో ముందున్నారని అన్నారు. అనంతరం ప్రపంచమహిళా దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఓరుగంటి సత్యనారాయణ, మధుసూదనరావు, పురుషోత్తం, సతీష్, రాయపూడి వెంకటనారాయణ, వెంకటేశ్వర్లు, పబ్బా గీత, డాక్టర్ సురేష్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు



## ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి, గోవిందమాంబ కళ్యాణ మహోత్సవం



**వాస్తవ నేస్తం,ప్రతినిధి:** తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం మండల అధ్యక్షుడు రావుట్ల వెంకటాచారి కళావతి దంపతుల ఆధ్వర్యంలో బ్రహ్మంగారి కళ్యాణం జరిగింది పురోహితులు వజ్రాల రాధాకృష్ణమాచారి చేతుల మీదుగా కార్యక్రమం జరిగింద. బోనకల్ మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ సంఘం మండల నూతన కార్యాలయం ఏర్పాటు చేయటం జరిగింది ఈ కార్యక్రమాన్ని మండల గౌరవ అధ్యక్షులు వీరభద్ర చారి రిబ్బన్ కటింగ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా గౌరవ అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ చారి జిల్లా ఉపాధ్యక్షులు పంతంగి శ్రీనివాసచారి బోనకల్ మండల ముఖ్య నాయకులు చిట్టినోజు సతీష్ చారి,రావుట్ల లక్ష్మణాచారి,రావుట్ల హరికృష్ణ, చిట్టోజు కృష్ణమాచారి, చిట్యాల రాజయ్య చారి మేడిపల్లి శ్రీనివాస చారి, రుద్రాక్షల మల్లయ్య, నంచర్ల చంటి,వెద్ది రామయ్య చారి,వెంగళ వెంకటాచారి,వేడిద శ్రీనివాసచారి, అనుసూరి వెంకటేశ్వర చారి, చీమకుర్తి పుల్లాచారి పంతంగి సురేష్ నాగాచారి బోనకల్ మండల మహిళా సంఘం అధ్యక్షురాలు చిట్టెనోజు కళ్యాణి, చిట్టోజు దుర్గా ప్రధాన కార్యదర్శి, పంతంగి రమాదేవి కోశాధికారి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినికి ఆర్థిక సాయం అందించిన భాగం సేవ ఫౌండేషన్



**వాస్తవ నేస్తం,బోనకల్:** భాగం సేవా ఫౌండేషన్ తమ సేవా కార్యక్రమాలలో భాగంగా విద్యార్థినికి ఆర్థిక సాయం అందించారు.ఫౌండేషన్ నిర్వాహకులు ఎన్ఆర్ఐ భాగం రాకేష్ రాయనపేట గ్రామానికి చెందిన విద్యార్థిని సతుపాటి అక్షా కి రూ.5000 లు ఆర్థిక సాయం అందించారు.ఈ సందర్భంగా నిర్వాహక సభ్యులు భాగం రాధాకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని ఆ దిశగా పట్టుదలతో చదువులు కొనసాగించాలన్నారు. ప్రతిభ కలిగిన నిరుపేద విద్యార్థులకు తమ వంతు సాయం అందిస్తామన్నారు. దీనిలో భాగంగానే పదవ తరగతి ఉత్తీర్ణతలో మండలంలో ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించిన వారికి ఆర్థిక ప్రోత్సాహకాలు ఇవ్వబోతున్నామన్నారు. సేవ ఫౌండేషన్ తరపున నిరంతరం పలు సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ సేవా నిరతిని చాటుకుంటున్న భాగం సేవా ఫౌండేషన్ సభ్యులకు పలువురు అభినందనలు తెలుపుతున్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నేత అంతిరెడ్డి బాలసుబ్రమణ్య రెడ్డి



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** పటాన్ చెరు నియోజకవర్గం బొల్లారం మున్సిపల్ పరిధిలోని బీరప్పబస్తి వాసి యూత్ కాంగ్రెస్ బస్వరాజ్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి పార్వదినాన్ని పురస్కరించుకొని వేసవికాలం సందర్భంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంతిరెడ్డి బాలసుబ్రమణ్య రెడ్డి. ఈ కార్యక్రమాన్ని ఉద్యేశించి ఆయన మాట్లాడుతూ “ ముందుగా ప్రతిఒక్కరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు.బొల్లారం మున్సిపాలిటీకి వేలాదిమంది ప్రతీరోజు రాకపోకలు జరుపుతుంటారు.ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతీ వేసవికాలం ప్రజల దాహర్తీ తీరుస్తున్న బస్వరాజ్ కి నా అభినందనలు.ప్రజలందరూ ఈ చలివేంద్రాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఖాజీపల్లి కిరణ్, నాగరాజు,అమరాజ్ దూబే,విక్రమ్, సంపత్, సాయి,మహాదేవ్,శివ,సునీల్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపురం టిక్కెట్ సుబ్రహ్మణ్యంకే ఇవ్వాలి

**టిడిపి శెట్టిబలిజ నాయకులు, కార్యకర్తల డిమాండ్**

**కొత్తపేట :** టిడిపి అసెంబ్లీ టిక్కెట్లలో శెట్టిబలిజలకు సముచిత స్థానం కల్పించాలని టిడిపి శెట్టిబలిజ సామాజిక వర్గ నాయకులు డిమాండ్ చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేటలో టిడిపి శెట్టిబలిజ వర్గీయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం రాష్ట్ర టీడీపీ శెట్టిబలిజ కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కుడుపూడి సత్తిబాబు మాట్లాడుతూ ఇటీవల టిడిపి జనసేన ప్రకటించిన సీట్లలో కనీసం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఒక్క సీటు కూడా శెట్టిబలిజలకు కేటాయించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు వెన్నంటే నిలిచిన శెట్టిబలిజలకు తగిన ప్రాధాన్యత కల్పించకపోవడంపై విచారం వ్యక్తం చేశారు. వైసీపీలో ఇప్పటివరకు ప్రకటించిన సీట్లలో మూడు అసెంబ్లీ రెండు ఎంపీ సీట్లను శెట్టిబలిజలకు కేటాయించారన్నారు.

http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..



స్థానిక వార్తలు

# సామాన్య రైతు భూములకు రక్షణ ఏది.. ?





**ఇష్టా రీతిన వ్యవహరిస్తున్న అధికారులు**
**పట్టా దారులకు తెలియకుండానే భూమిలో నుండి రోడ్డు వేస్తున్న వైనం**
**ఇదేమని ప్రశ్నించే రైతులకు నిర్లక్ష్యంగా సమాధాన మిస్తున్న అధికారులు**

**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** సామాన్య రైతుల భూములకు రక్షణ లేకుండా పోతుంది.బడా బాబుల కోసం సామాన్య రైతులను బలి చేస్తున్న అధికారులు.ఇలాంటి సంఘటననే,సర్వే నంబర్ 960/ఈ/1 భూమిలో పట్టా దారున్ని కనీసం సంప్రదించ కుండా అతని భూమిలోనుండి రోడ్డు వేస్తున్న వైనం సంగారెడ్డి జిల్లా కలబ్గూర్ గ్రామ శివారులో జరిగింది.ఎవరి భూమి ఐతే మాకేంటి మేము మాకు ఇష్టం వచ్చినట్టుగా మేము చేస్తాం మమ్మల్ని అడిగేవారు లేరు అంటూ చేస్తున్నారు ప్రభుత్వ అధికారులు.ఇదంతా చూస్తుంటే బడా బాబుల కోసమే ఇదంతా చేస్తున్నారేమో అన్న అనుమానాలకు తావిస్తున్నదని బాధితులు అభిప్రాయ పడుతున్నారు. ఇదేమిటని అధికారుల ను వివరణ కోరగా పట్టా దారులకు అందరికీ చెప్పి వారి అనుమతి తోనే ఇదంతా చేస్తున్నాం అంటూ అబద్ధపు మాటలు చెప్తున్నారు.ఒకవైపు రైతులకు ఇష్టం లేని పనులు చేయొద్దని మాటలు చెప్తూనే ఇలాంటి పనులు చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

# శివాలయాన్ని దర్శించుకున్న నీలం మధు





**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** మహాశివరాత్రి పురస్కరించుకొని కాంగ్రెస్ నాయకులు నీలం మధు ముదిరాజ్ సంగారెడ్డి జిల్లా వైకుంఠపురం లోని శివాలయాన్ని దర్శించుకుని అభిషేకం, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు నీలం మధు ముదిరాజ్ కు ఆశీర్వచనం అందజేశారు. మహాదేవుడు అందరిని సుఖ సంతోషాలతో చూడాలని దేవుని మొక్కుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి అందరి బ్రతుకుల్లో వెలుగుల్ని ఇవ్వాలని ఆయన ఆకాంక్షించారు ఆధ్యాత్మికంగా మహాశివ రాత్రికి ఒక ప్రత్యేక స్థానం ఉందని నిరలాహారముండి జాగరణ చేసే భక్తులు ఎక్కువ మంది ఉంటారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా భక్తులకు అందరికీ మహా శివరాత్రి శుభాకాంక్షలు ఆయన తెలియజేశారు.

# రూపుమారనున్న ఉత్తర తెలంగాణ



**అదిలాబాద్ :** ఉత్తర తెలంగాణ ప్రజలు రాజధాని హైదరాబాద్‌కు వెళ్లేందుకు ఏళ్లుగా పడుతున్న ఇబ్బందులు త్వరలోనే తొలగిపోనున్నాయి. ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి రక్షణ శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి భూములు కేటాయించారు. దీంతో వెంటనే పనులు ప్రారంభించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రూ.2,232 కోట్లతో హైదరాబాద్ ? రామగుండం రహదారిపై ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి సీఎం రేవంత్‌రెడ్డి భుమి పూజ చేయనున్నారు. ఈమేరకు అల్వాల్‌లోని టిమ్స్ సమీపంలో ఏర్పాటు చేశారు.ఈ భారీ ఎలివేటెడ్ కారిడార్‌ను 11.3 కిలోమీటర్ల పొడవు నిర్మించనున్నారు. ఆరు లేన్లతో నిర్మాణం జరుగనుంది. ఎంట్రీ, ఎగ్జిట్ ర్యాంపులు నిర్మిస్తారు. దీంతో సికింద్రాబాద్‌లో వాహనదారుల కష్టాలు తీరనున్నాయి. కరీంనగర్‌వైపు నుంచి రాజధానికి రవాణా సౌకర్యం మెరుగు పడుతుంది. హైదరాబాద్ ? రామగుండం రాజీవ్ రహదారికి మహర్దశ వస్తుంది.కేంద్ర రక్షణశాఖ ఇటీవలే ఆ శాఖకు సంబంధించిన భూములను రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చేందుకు అంగీకరించింది. జనవరి 5న సీఎం రేవంత్ రెడ్డి.. ఢిల్లీలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కలిసి డిఫెన్స భూముల మీదుగా ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి అనుమతివ్వాలని లేఖను అందజేశారు. ఈమేరకు కేంద్రం భూములు కేటాయించింది. సీఎం రేవంత్‌రెడ్డి ప్రధాని మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మరోవైపు కారిడార్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఇందులో భాగంగా రాజీవ్‌రహదారిపై ప్యారడైజ్ నుంచి హకీంపేట్ వరకు సుమారు 11.3 కిలోమీటర్ల పొడవున కారిడార్ నిర్మాణానికి అధికారులు ప్రణాళిక రూపొందించారు.రాష్ట్రానికి 83 ఎకరాల భూమి అవసరమని రక్షణ శాఖ మంత్రికి సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. నాగ్‌పూర్ హైవే (ఎన్ హెచ్ ?44)పై కండ్లకోయ సమీపంలోని ప్యారడైజ్ జంక్షన్ నుంచి అవుటర్ రింగ్ రోడ్డు వరకు ఎలివేటెడ్ కారిడార్ మొత్తంగా 18.30 కిలోమీటర్ల మేర ప్రతిపాదించామని తెలిపారు. అందులో 12.68 కిలోమీటర్ల ఆరులేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం, నాలుగు ప్రాంతాల్లో ఎగ్జిట్, ఎంట్రీలకు, భవిష్యత్తులో డబుల్ డెకర్ (మెట్రో కోసం) కారిడార్, ఇతర నిర్మాణాలకు మొత్తంగా 56 ఎకరాల రక్షణ శాఖ భూములు బదిలీ చేయాలని కోరారు. రక్షణ శాఖ భూముల అప్పగింతతో ఉత్తర తెలంగాణ దిశగా రహదారుల విస్తరణకు మార్గం సుగమమైంది.ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంతో నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలకు రవాణా సౌకర్యం మెరుగవుతుంది. సికింద్రాబాద్‌లో అత్యంత ఇబ్బందిగా మారిన ట్రాఫిక్ సమస్య తొలగిపోతుంది. ఈ కారిడార్ నిర్మాణంతో గ్రేటర్ సిటీ ఉత్తర దిశగా అభివృద్ధి చెందుతుంది.సికింద్రాబాద్‌లో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కంటోన్‌మెంట్ పరిధిలోని రాజీవ్‌రహదారి, 44వ నంబర్ జాతీయ రహదారిలో స్కైవేలు నిర్మించాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు క్యాబినెట్‌లో తీర్మానం చేసింది. ఈమేరకు కేంద్ర రక్షణ శాఖకు తీర్మానం పంపింది. ఎట్టకేలకు రక్షణ శాఖ అనుమతులు ఇచ్చింది. గతంలో 33 ఎకరాలు ఇవ్వగా, తాజాగా 150 ఎకరాలు కేటాయించింది.

# సొంత ముద్ర కోసం కవిత

**హైదరాబాద్ :** ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇటీవలి కాలంలో రాజకీయంగా దూకుడుగా కనిపిస్తున్నాయి. దాదాపుగా ప్రతీ రోజూ ఏదో ఓ కార్యక్రమం పేరుతో ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నారు. ఆందోళనలు చేస్తున్నారు. సహజంగా కవిత చేస్తున్న కార్యక్రమాలన్నీ బీఆర్ఎస్ కార్యక్రమలే అనుకుంటారు. నిజానికి కవిత బీఆర్ఎస్ కార్యక్రమాల్లో పాల్గొనడం లేదు. సొంతంగా తెలంగాణ జాగృతి పేరు మీదనే ఈ కార్యక్రమాలు చేపడుతున్నారు. తాజాగా మహిళా రిజర్వేషన్ల అంశానికి సంబంధించి జీవో నెంబర్ 3 మీద చేయబోయే ధర్నాను కూడా జాగృతి పేరు మీదనే నిర్వహిస్తున్నారు.జీవో నంబర్ 3కు వ్యతిరేకంగా శుక్రవారం ఇందిరాపార్క్ వద్ద భారత జాగృతి ధర్నా నిర్వహించనుంది. బీఆర్ఎస్ తో సంబంధం లేకుండా ఈ ఆందోళనను నిర్వహించనున్నారు. కల్వకుంట్ల కవిత.. బీఆర్ఎస్ పిలుపు మేరకు ఇచ్చిన కార్యక్రమాల్లో పాల్గొనకుండా కేవలం తన సంస్థ వేదికగా వేరే కార్యక్రమాలు నిర్వహిస్తుండటం రాజకీయవర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించాలని గతంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కూడా భారత జాగృతి ఆధ్వర్యంలోనే చేపట్టారు. ఇందులో బీఆర్ఎస్, సీపీఐ,సీపీఎం నాయకులు పాల్గొన్నప్పటికీ కార్యక్రమం మాత్రం భారత జాగృతి ఆధ్వర్యంలోనే సాగింది. బీఆర్ఎస్ అధికారం కోల్పోయిన తర్వాత బీఆర్ఎస్ పిలుపునిచ్చిన కార్యక్రమాలు చేయడం లేదు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతిపై విమర్శలు వస్తున్న తరుణంలో బీఆర్ఎస్ చలో మేడిగడ్డ కార్యక్రమానికి పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్ రావు, ఇతర ముఖ్యనేతలంతా హాజరయ్యారు. ఈ ప్రోగ్రాంకు కవిత వెళ్లలేదు. ఎల్ఆర్ఎస్ ను ఉచితంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం బీఆర్ఎస్ రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు నిర్వహించింది. సిట్టింగ్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఆందోళనల్లో పాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఎక్కడా కవిత కనిపించలేదు. ఇదే సమయంలో చిన జీయర్ స్వామితో భేటీ అయ్యారు. అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహం పెట్టాలన్న డిమాండ్ ను కూడా కవిత తెరపైకి తెచ్చారు. ఈ డిమాండ్ పూర్తిగా బీఆర్ఎస్‌కు సంబంధం లేకుండా.. తెలంగాణ జాగృతిపేరు మీదనే నిర్వహించారు. రౌండ్ టేబుల్ సమవేశాలు కూడా నిర్వహించారు. కవిత చేసే రాజకీయం జాగృతి పేరు మీదనే ఉంది. బీఆర్ఎస్ తో సంబంధం లేదన్నట్లుగా ఆమె చేస్తున్న రాజకీయం.. ఏదో తేడా ఉందన్న విషయం హాట్ టాపిక్ గా మారింది. పార్లమెంట్ ఎన్నికల్లో కూడా పోటీ చేసే అవకాశం లేదని ఇప్పటికే క్లారిటీ వచ్చింది. ఖ

## గులాబీ బాస్‌కు మరో షాక్




**హైదరాబాద్ :** లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. కేసీఆర్‌పై మహారాష్ట్ర బీఆర్ఎస్ నేతల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కేసీఆర్ కు ఘాటు లేఖను మహారాష్ట్ర బీఆర్ఎస్ నేతలు రాశారు. మహారాష్ట్రలో పార్టీ ఆఫీసులకు అద్దె చెల్లింపు నిలిపివేసింది బీఆర్ఎస్ అధిష్టానం. మహారాష్ట్ర నేతల ఫోన్లు చేస్తుంటే బీఆర్ఎస్ ముఖ్య నేతలు ఫోన్లు లిఫ్ట్ చేయడం లేదని సమాచారం. మహారాష్ట్ర నేతలకు బీఆర్ఎస్ అధిష్టానం ఫండింగ్ ఆపివేయడంతో పార్టీ కార్యక్రమాలకు నిలిచిపోయాయి. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తామంటూ ఎన్సీపీ, కాంగ్రెస్‌నుంచి పలువురిని చేర్చుకుంది బీఆర్ఎస్. తాజా పరిణామాలపై ఆరుగురు కోఆర్డినేటర్లు సమావేశం అయ్యారు. బీఆర్ఎస్‌లో చేరి రాష్ట్ర ద్రోహులుగా మిగిలిపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహారాష్ట్రలో వచ్చే లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేస్తారో లేదో చెప్పాలని కేసీఆర్ ను డిమాండ్ చేస్తున్నారు. దీనిపై క్లారిటీ ఇవ్వాలని మహారాష్ట్ర బీఆర్ఎస్ నేతలు కేసీఆర్ కు లేఖ రాశారు. దేశ రాజకీయాల్లో తెలంగాణ నాయకుడు చక్రం తిప్పాలని టీఆర్ఎస్ (తెలంగాణ రాష్ట్ర సమితి) ను బీఆర్ఎస్ (భారత రాష్ట్ర సమితి) గా మార్చారు మాజీ సీఎం కేసీఆర్. బీఆర్ఎస్ పార్టీ అవతరించిన తరువాత తెలంగాణ కంటే మహారాష్ట్రపై ఎక్కువ ఫోకస్ పెట్టారు కేసీఆర్. గతంలో మహారాష్ట్రలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కారు దూసుకెళ్లింది. అక్కడి కొత్త పార్టీగా వచ్చిన మెజారిటీ స్థానాల్లో విజయం సాధించింది. మహారాష్ట్రలో బీఆర్ఎస్ బలమైన పార్టీగా మారుతుందని అనుకున్న అక్కడి ప్రతిపక్ష నేతలు సొంత పార్టీలకు రాజీనామా చేసి బీఆర్ఎస్ లో చేరారు. లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేయాలని భావించారు. అయితే, ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమి చెందడంతో కేసీఆర్ దేశ రాజకీయాలను పక్కకి పెట్టి రాష్ట్ర రాజకీయాలపై ఫోకస్ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆ పార్టీలో చర్చ జరుగుతోంది. మరి దేశ రాజకీయాల్లో తన సత్తా చాటాలని భావించిన కేసీఆర్ ఇప్పుడు మహారాష్ట్ర బీఆర్ఎస్ నేతలకు ఏం సమాధానం చెబుతారో వేచి చూడాలి.తెలంగాణలో రానున్న లోక్ సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తున్నారు మాజీ సీఎం కేసీఆర్. ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థులపై కసరత్తు చేస్తున్నారు. మొత్తం 17 ఎంపీ స్థానాలకు గాను 16 స్థానాల్లో గెలిచి పార్లమెంట్ కు గులాబీ నేతలను పంపాలని ఆలోచనలో ఉన్నారు. ఇప్పటికే పలు ఎంపీ స్థానాల్లో అభ్యర్థులను కేసీఆర్ ప్రకటించారు. కరీంనగర్- వినోద్ కుమార్, పెద్దపల్లి ? కొప్పుల ఈశ్వర్, మహబూబాబాద్ ? మాలోత్ కవిత, ఖమ్మం ? నామా నాగేశ్వరావు, మహబూబ్ నగర్- మన్నె శ్రీనివాస్ రెడ్డి పేర్లను ఫైనల్ చేశారు. అయితే మిగతా స్థానాలపై కసరత్తు చేస్తున్నారు కేసీఆర్. త్వరలోనే అన్ని స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించనున్నారు.

## మోతే శివాలయంలో ప్రత్యేక పూజలు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా** మహాశివరాత్రి సందర్భంగా మోతే శివాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఈ సందర్భంగా భద్రాచల ఆలయ ఈవో మాట్లాడుతూ భక్తులందరికీ కూడా శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేస్తూ, మోతే గ్రామంలో ఉన్నటువంటి వీరభద్ర స్వామి ఆలయం అంటే గోదావరి నది మధ్యలో ఉన్నటువంటి వీరభద్ర స్వామి ఆలయంలో పెద్ద ఎత్తున భక్తులు దర్శనం చేసుకుంటున్నారని నది మధ్యలో ఈ యొక్క ఆలయం ఉండడం అదేవిధంగా 800 ఏళ్ల కాలం కంటే ముందే నిర్మించబడి, గోదావరి ఎంత ఉధృతంగా ప్రవహించినా స్వామివారిని తాకకుండా ప్రవహిస్తూ ఉంటుందని, చాలా విశిష్టత కలిగినటువంటి ఆలయం కావున,దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు..

## కాళ్ల బేరానికి వచ్చిన అహంకారం

**హైదరాబాద్ :** రాజకీయాలన్నాకా పదవులు వస్తుంటాయి, పోతుంటాయి. అధికారంలో ఉన్నప్పుడు విర్రవీగొద్దు. అధికారం కోల్పోయినప్పుడు బాధపడొద్దు. తమిళనాడులో కరుణానిధి, జయలలిత రాజకీయాలు చేసినప్పుడు ఒకరినొకరు ఇబ్బంది పెట్టుకునే వారు. కోర్టుకు లాక్కునేవారు. జైలుకు ఈడ్చుకునేవారు. వారిద్దరి మరణం తర్వాత అక్కడ అలాంటి రాజకీయాలు దాదాపు కనుమరుగయ్యాయి. వారిద్దరూ బతికి ఉన్నంత కాలం పచ్చ గడ్డి వేస్తే భగ్గుమనేది. ఇలాంటి రాజకీయాలు మంచివి కావని వారికి చెబితే.. వారు వినిపించుకునేవారు కాదు.. అందుకే రాజకీయాల్లో ఉండేవారు పరిణతి, విజ్ఞత ప్రదర్శించాలి అని చెప్పేది..భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉన్నప్పుడు తమిళనాడు తరహాలోనే రాజకీయాలు చోటుచేసుకున్నాయి. ధర్నా చౌక్ ఎత్తేయడం.. ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయించడం.. సొంత మీడియాలో అడ్డగోలుగా కథనాలు అచ్చేయడం.. ఇట్లా చెప్పుకుంటూ పోతే బొచ్చెడు.. ఇక అప్పటి పాలనలో కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి రూటే సపరేటు. "పాలమ్మి, పూలమ్మి సంపాదించిన" అని పదేపదే చెప్పే ఆయన.. తనకు ఎన్ని వేల కోట్ల ఆస్తి ఉందో మాత్రం చెప్పడు. చెప్పలేదు. అలాంటి ఆయన అప్పట్లో ప్రతిపక్ష నాయకుడు రేవంత్ రెడ్డి మీద అగ్గిమీద గుగ్గిలమయ్యాడు. మల్లారెడ్డి భూ అక్రమాలు వెలికి తీయడమే రేవంత్ రెడ్డి చేసిన పాపం. దానిని దృష్టిలో పెట్టుకొని మల్కాజ్ గిరి ఎంపీ స్థానానికి రాజీనామాకు నువ్వు సిద్ధమా? నేను సిద్ధమే అంటూ తొడగొట్టాడు. బహిరంగంగా సవాల్ విసిరాడు. రేవంత్ రెడ్డిని అత్యంత దారుణంగా అవమానించాడు. సీన్ కట్ చేస్తే తొడగొట్టిన మల్లారెడ్డి ప్రతిపక్ష స్థానంలోకి వెళ్ళాడు. చీత్కరింపులు ఎదుర్కొన్న రేవంత్ ముఖ్యమంత్రి అయ్యాడు..ఇక అదిగో అప్పటినుంచి మల్లారెడ్డికి కౌంట్ డౌన్ స్టార్ట్ అయింది. అప్పట్లో తనకు దోస్త్ అని చెప్పినప్పటికీ రేవంత్ ఒప్పుకోలేదు. పల్లెత్తు మాట కూడా అనలేదు.. అప్పట్లో తాను మోపిన అభియోగాల సంగతి చూడండి అంటూ అధికారులను పురమాయించాడు. ఇంకేముంది వారు యాక్షన్ మొదలుపెట్టారు.. సవాల్ చేసిన మల్లారెడ్డి అక్రమ నిర్మాణాలపై బుల్డోజర్లు పంపించారు. ఇటీవల ఒక రోడ్డును నేలకూల్చారు. ఆయన అల్లుడు భవనాన్ని పడగొట్టారు. రికార్డుల ప్రకారం అది చెరువు పరిధిలోదట. అంటే ఇన్ని రోజులు అధికార పార్టీలో ఉన్నాడు కాబట్టి చెల్లుబాటయింది. కానీ ఇప్పుడు అలా కాదు కదా.రేవంత్ దాడులతో మల్లారెడ్డి భయపడ్డాడు. వెంటనే రేవంత్ రెడ్డి కి అత్యంత సన్నిహితుడు వేం నరేందర్ రెడ్డి దగ్గరికి వెళ్ళాడు. కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ తో రాయబారాలు మొదలుపెట్టాడు. రేవంత్ ను జర కల్పించయ్యా అంటూ చేతులెత్తి మొక్కాడు.. నన్ను ఇబ్బంది పెట్టకుండా చూడాలి అంటూ వేడుకున్నాడు. అవసరమైతే నేను, నా అల్లుడు కాంగ్రెస్ పార్టీలోకి వస్తామని రాయబారం పంపాడట.. మరి దానికి రేవంత్ ఎస్ అంటాడా? నో అంటాడా? రేవంత్ తలుచుకుంటే మల్లారెడ్డిని ఒక్క తొక్కుడు తొక్క గలడు. పాలు, పూలు అమ్మేలా చేయగలడు..

http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..


# స్థానిక వార్తలు

## పిఎస్‌యుల్లో ఆగని డిజిన్వెస్ట్‌మెంట్




**ముంబయి :** సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతోన్న సమయంలోనూ మోడీ సర్కార్ పిఎస్‌యుల్లో వాటాల విక్రయాన్ని దర్జాగా కొనసాగిస్తోంది. ఎన్ఎల్‌సి ఇండియా (ఇంతక్రితం నైవేలీ లిగ్నైట్ కార్ప్)లో 7 శాతం వాటాలను ప్రయివేటు శక్తులకు కట్టబెట్టే ప్రక్రియ ప్రారంభమైంది. ఇందుకోసం గురువారం ఆఫర్ ఫర్ సేల్ (ఒఎఫ్ఎస్)ను తెరిచింది. ఇందులో రూ.2,100 కోట్ల విలువ చేసే 6.9 కోట్ల షేర్లను విక్రయిం చనుంది. సోమవారం రిటైల్ ఇన్వెస్టర్ల నుంచి బిడ్లకు అవకాశం ఇవ్వగా. అదే రోజు ఇష్యూను ముగించనుంది. శుక్రవారం మహాశివరాత్రి సందర్బంగా మార్కెట్లకు సెలవు. ఎన్ఎల్‌సి ఇండియాలో ప్రస్తుతం కేంద్రానికి 79.2 శాతం వాటా ఉంది. ఈ ఒఎఫ్ఎస్‌కు ఐసిఐసిఐ సెక్యూరిటీస్, డిఎఎం కాపిటల్ అడ్వైజర్స్ లిమిటెడ్ బ్రోకర్స్‌గా వ్యవహారిస్తున్నాయి. తాజా వాటాల విక్రయం తర్వాత ఎన్ఎల్‌సిలో ప్రభుత్వ వాటా 75 శాతం దిగువకు పడిపోనుంది. ఇటీవల ప్రవేశపెట్టిన 2024-25 బడ్జెట్‌లో రూ.50వేల కోట్ల విలువ చేసే పిఎస్‌యుల వాటాలను విక్రయించాలని మోడీ సర్కార్ లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుత 2023-24లో రూ.30,000 కోట్ల డిజిన్వెస్ట్‌మెంట్ చేయాలని నిర్దేశించుకుంది. ఇందులో భాగంగా ఇప్పటికే ఏడు పిఎస్‌యుల్లో మైనారిటీ వాటాలను విక్రయించి.. రూ.12,504 కోట్లు తన ఖాజానాలో వేసుకుంది. ఈ నెల ముగింపు నాటికి రూ.30వేల కోట్ల వాటాల విక్రయ లక్ష్యాన్ని చేరాలని నిర్దేశించుకుంది. కాగా.. గురువారం బిఎస్ఇలో ఎన్ఎల్‌సి ఇండియా షేర్ 3.75 శాతం తగ్గి రూ.218.20 వద్ద ముగిసింది.

## ఫ్యూచర్ జనరలీ నుంచి మహిళల కోసం ప్రత్యేక ప్లాన్

**ముంబయి :** ప్రముఖ బీమా కంపెనీ ఫ్యూచర్ జనరలీ ఇండియా మహిళల కోసం ప్రత్యేక వైద్య బీమా పాలసీని ఆవిష్కరించింది. గురువారం ఆ సంస్థ ఎండి, సిఇఒ అనుప్ రవ్ కొత్త పాలసీ 'హెల్త్ పవర్' ప్లాన్‌ను విడుదల చేశారు. ఇది ఇన్‌ఫెర్టిలిటీ ట్రీట్‌మెంట్, అప్పుడే పుట్టిన బిడ్డకు, నర్సింగ్ కేర్, సీనియర్ కేర్ తదితర ఫీచర్లను కలిగి ఉందన్నారు. ఒక మహిళకు అన్ని దశల్లోనూ ఈ పాలసీ ఉపయోగపడుతుందన్నారు. దేశంలో మోటారు బీమా పట్ల 53 శాతం అవగాహన కలిగి ఉంటే.. వైద్య బీమా పట్ల 32 శాతం మహిళలు మాత్రమే అవగాహన కలిగి ఉన్నారన్నారు. వ్యక్తిగతంగా 21 శాతం మంది మహిళలు మాత్రమే వైద్య బీమాను స్వతంత్రంగా ఎంచుకుంటున్నారని తెలిపారు. అందులోనూ 43 శాతం మంది తాము పని చేస్తున్న సంస్థలు, భర్త అందించినవేనని.. మిగిలిన 36 శాతం మంది కుటుంబ సభ్యుల్లో ఎవరైనా చొరవ తీసుకుంటే తప్పా పొందడం లేదన్నారు.

# ఫిబ్రవరి వాహన విక్రయాల్లో 13శాతం వృద్ధి

ఫిబ్రవరి వాహన రిటైల్ విక్రయాలు వార్షిక ప్రాతిపదికన 13 శాతం పెరిగినట్లు ఆటో మొబైల్ డీలర్ల సమాఖ్య ఫాడా గురువారం నాడు తెలిపింది. అన్ని విభాగాల వాహనాల అమ్మకాలు పెరిగాయని పేర్కొంది.అంతకు ముందు సంవత్స రం ఫిబ్రవరి నెలలో 17,94,866 యూనిట్ల విక్రయాలు జరిగితే, 2024 ఫి బ్రవరిలో ఈ సంఖ్య 20,29,541 యూనిట్లుగా ఉందని ఫాడా తెలిపింది. ప్రయాణికుల వాహన విక్రయాలు 2023 ఫిబ్రవరిలో 2,29,803 యూనిట్లుగా నమోదయ్యాయి.ఈ సారి అవి 12 శాతం పెరిగి 3,30,107 యూనిట్లుగా నమోదయ్యాయి. ఫిబ్రవరిలో ఈ విభాగంలో ఇప్పటివరకు ఇదే రికార్డు. కొత్త కార్ల విడుదల, వాహనాలు అందుబాటులో ఉండడమే రికార్డు స్థాయి అమ్మకాలకు దోహదం చేసినట్లు ఫాడా తెలిపింది. ద్విచక్ర వాహన అమ్మకాలు వార్షిక ప్రాతిపదికన 13 శాతం పెరిగి 14,39,523 యూనిట్లకు చేరాయి. గ్రామీణ ప్రాంతాల్లో గిరాకీ, ప్రీమియం మోడళ్లకు డిమాండ్, ఎంట్రీ లెవెల్ బైక్‌లకు ఆదరణ వంటి కారణాలు అమ్మకాలు పెరిగేందుకు దోహదం చేసినట్లు ఫాడా తెలిపింది. పెళ్లిళ్ల సీజన్, ఆర్థిక పరిస్థితులు మెరుగ్గా ఉండటం కూడా అమ్మకాలకు కలిసి వచ్చిందని తెలిపింది. వాణిజ్య వాహన విక్రయాలు గత సంవత్సరంతో పోలిస్తే 5 శాతం పెరిగి 88,367 యూనిట్లుగా నమోదయ్యాయి. ఎన్నికల సీజన్ కావడంతో కొనుగోళ్లు వాయిదా వంటి ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ ఈ విభాగంలో వృద్ధి నమోదైనట్లు తెలిపింది. త్రిచక్ర వాహన అమ్మకాలు 24 శాతం పెరిగి 94,918 యూనిట్లకు చేరాయి. ట్రాక్టర్ల అమ్మకాలు 11 శాతం పెరిగి 76,626కు చేరాయి.



దేశీయంగా ప్యాసింజర్ వాహన పరిశ్రమ ఈ ఆర్థిక సంవత్సరంలో 6-9 శాతం పెరిగే అవకాశం ఉందని ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ ఇక్రా తెలిపింది. ప్యాసింజర్ వాహనాల అమ్మకాలు 40.2 లక్షల యూనిట్లకు చేరే అవకాశం ఉందని అంచనా వేసింది. బలమైన రిటైల్ అమ్మకాలు ఉన్నప్పటికీ డీలర్ల ఇన్వెంటరీలు ఎక్కువగానే ఉన్నాయని తెలిపింది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో వృద్ధి వేగం తగ్గుతుందని ఇక్రా అంచనా వేసింది. పండగల సీజన్‌లో రిటైల్ అమ్మకాలు 6 శాతం పెరిగాయని తెలిపింది. యుటిలిటీ వాహనాలు (యూవీ) విభాగం పెరుగుదల కొనసాగుతుందని నివేదిక తెలిపింది. కార్ల అమ్మకాల్లో ఎంట్రీ లెవెల్ విభాగంలో అమ్మకాలు పెద్దగా పెరగవని పేర్కొంది. మార్కెట్‌లోకి కొత్త వాహనాలు వస్తున్నందున విద్యుత్, సీఎన్‌జీ విభాగంలో వాహనాల అమ్మకాలు క్రమంగా పెరుగుతాయని ఇక్రా తెలిపింది. వచ్చే ఆర్థిక సంవత్సరాల్లో ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ మన్యూఫ్యాక్చరర్ మూలధన వ్యయం ఎక్కువగానే ఉంటుందని ఇక్రా తెలిపింది.

# పదేళ్లు..రూ.20లక్షల కోట్ల సెల్‌ఫోన్ల తయారీ

న్యూఢిల్లీ: గత పదేళ్లలో దేశీయంగా తయారైన సెల్‌ఫోన్ల విలువ దాదాపు రూ.20 లక్షల కోట్లకు చేరిందని పరిశ్రమ సంఘం ఐసీఈఏ (ఇండియన్ సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్) తెలిపింది. ఈ సమయంలో దేశంలో మొత్తం 245 కోట్ల సెల్‌ఫోన్లను తయారు/అసెంబ్లింగ్ చేశారని వీటి విలువ రూ.19,45,100 కోట్లని వెల్లడించింది. 250 కోట్ల పరికరాల తయారీ లక్ష్యం కాగా, సమీపానికి చేరినట్లు వివరించింది. 2014-15లో దేశీయంగా సెల్‌ఫోన్ తయారీ పరిశ్రమ రూ18,900 కోట్ల స్థాయిలో ఉండగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 2000% అధికమై రూ.4,10,000 కోట్లకు చేరినట్లు తెలిపింది. 3.7 లక్షల కోట్ల డాలర్ల (సుమారు రూ.307 లక్షల కోట్ల) స్థాయిలోని దేశ జీడీపీ, 2030 కల్లా 7 లక్షల కోట్ల డాలర్ల (సుమారు రూ.581 లక్షల కోట్ల)కు చేరుతుందనేది తమ అంచనాగా ఐసీఈఏ ఛైర్మన్ పంకజ్ మొహింద్రో పేర్కొన్నారు. ఈ వృద్ధిలో డిజిటల్ సెక్టార్‌తో పాటు ఎలక్ట్రానిక్స్-మొబైల్స్ తయారీ కూడా ముఖ్యపాత్ర పోషిస్తాయని వివరించారు. త్వరలో ఎగుమతులే రూ.5 లక్షల కోట్లకు!: మన దేశం నుంచి మొబైల్ ఫోన్ల ఎగుమతులు వచ్చే కొన్నేళ్లలో రూ.5 లక్షల కోట్ల సమీపానికి చేరనున్నాయని కేంద్ర ఐటీ, కమ్యూనికేషన్స్ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.



గత ఆర్థిక సంవత్సరంలో 11 బి.డాలర్ల (సుమారు రూ.91, 300 కోట్లు) విలువైన సెల్‌ఫోన్లు ఎగుమతి అయ్యాయని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ మొత్తం రూ.1.2 లక్షల కోట్లకు చేరుతుందనే అంచనా ఉందన్నారు. రాబోయే సంవత్సరాల్లో ఏడాదికి 50-60 బిలియన్ డాలర్ల (సుమారు రూ.4,15,000-4,98,000 కోట్ల) విలువైన మొబైల్స్ ఎగుమతి చేసే అవకాశం ఉందని ఫిన్‌టెక్ సమావేశంలో మాట్లాడుతూ మంత్రి పేర్కొన్నారు. 2014-15లో మనదేశం నుంచి రూ.1556 కోట్ల విలువైన సెల్‌ఫోన్లే ఎగుమతి అయ్యాయని తెలిపారు. అప్పట్లో మనదేశం 98% మొబైల్ ఫోన్లను దిగుమతి చేసుకుంటుండగా, ప్రస్తుతం 99% పరికరాలు ఇక్కడే తయారవుతున్నాయని మంత్రి వెల్లడించారు.

# స్పోర్ట్స్

# రోహిత్, గిల్ శతక జోరు..

## మెరిసిన పడిక్కల్, సర్ఫరాజ్.. భారత్‌కు భారీ ఆధిక్యం..

ధర్మశాల వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదో టెస్టులో భారత్ తొలి ఇన్నింగ్స్‌లో భారీ ఆధిక్యం దిశగా సాగుతోంది. తొలి రోజు ఆటలో బంతితో పాటు బ్యాట్‌తోనూ రాణించిన టీమిండియా.. రెండోరోజూ పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. భారత సారథి రోహిత్ శర్మ (162 బంతుల్లో 103, 13 ఫోర్లు, 3 సిక్సర్లు)కు తోడు శుభ్‌మన్ గిల్ (150 బంతుల్లో 110, 12 ఫోర్లు, 5 సిక్సర్లు) శతకాలతో మెరిశారు. వీళ్లతో పాటు తొలి టెస్టు ఆడుతున్న దేవ్‌దత్ పడిక్కల్ (103 బంతుల్లో 65, 10 ఫోర్లు, 1 సిక్సర్), సర్ఫరాజ్ ఖాన్ (60 బంతుల్లో 56, 8 ఫోర్లు, 1 సిక్స్) లు అర్థ సెంచరీలతో రాణించడంతో రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్.. 8 వికెట్లు కోల్పోయి 473 పరుగులు చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్‌ను 218 పరుగులకే కట్టడి చేసిన భారత్.. ఇప్పటికే 255 పరుగుల భారీ ఆధిక్యాన్ని దక్కించుకుంది. రెండో రోజు ఓవర్ నైట్ స్కోరు 135-1తో బ్యాటింగ్‌కు వచ్చిన భారత్ నిన్నటి జోరును కొనసాగించింది. లంచ్ లోపే రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్‌లు సెంచరీలు పూర్తిచేసుకున్నారు. శతకాలు చేశాక ఈ ఇద్దరూ పెవిలియన్‌కు చేరారు. రోహిత్‌ను స్టోక్స్ ఔట్ చేయగా గిల్‌ను అండర్సన్ బౌల్డ్ చేశాడు. రెండో వికెట్‌కు ఈ ఇద్దరూ 171 పరుగులు జోడించడం విశేషం. అనంతరం దేవ్‌దత్ పడిక్కల్ - సర్ఫరాజ్ ఖాన్‌లు భారత స్కోరుబోర్డును పరుగులు పెట్టించారు. ఈ ఇద్దరూ మూడో వికెట్‌కు 97 పరుగులు జతచేశారు. అర్థ సెంచరీ చేశాక సర్ఫరాజ్ ఖాన్‌ను బషీర్



ఔట్ చేయగా పడిక్కల్ కూడా అతడి బౌలింగ్‌లోనే బౌల్డ్ అయ్యాడు. టాప్ %--% 5 బ్యాటర్లు అర్థ సెంచరీలు చేసినా ఆ తర్వాత భారత బ్యాటింగ్ ఆర్డర్ తడబడింది. రవీంద్ర జడేజా (15), ధృవ్ జురెల్ (15), అశ్విన్ (0)లు విఫలమయ్యారు. కానీ 9, 10 స్థానాల్లో వచ్చిన కుల్‌దీప్ యాదవ్ (55 బంతుల్లో 27 నాటౌట్, 2 ఫోర్లు), జస్ప్రీత్ బుమ్రా (55 బంతుల్లో 19 నాటౌట్, 2 ఫోర్లు) 9 వికెట్‌కు అజేయంగా 45 పరుగులు జోడించి ఇంగ్లండ్‌కు విసుగు తెప్పిస్తున్నారు. ఈ ఇద్దరూ కలిసి ఇప్పటికే సుమారు 20 ఓవర్లు ఆడటం విశేషం. ఇంగ్లండ్ బౌలర్లలో బషీర్ నాలుగు వికెట్లు తీయగా టామ్ హర్ట్లీ రెండు వికెట్లు పడగొట్టాడు.

## ధర్మశాలలో అర్ధ శతకాల హెూరు.. భారత క్రికెట్ చరిత్రలో నాలుగోసారి

ఇంగ్లండ్‌తో ధర్మశాలలో జరుగుతున్న ఐదో టెస్టులో భారత జట్టు కొండంత స్కోర్ దిశగా పయనిస్తోంది. ఈ మ్యాచ్‌లో టీమిండియా టాపార్డర్ అరుదైన ఫీట్ సాధించింది. ఏకంగా ఐదుగురికి ఐదుగురు హాఫ్ సెంచరీపైనే స్కోర్ చేశారు. భారత క్రికెట్ చరిత్రలో టాపార్డర్ ఈ రేంజ్‌లో ఆడడం ఇది నాలుగోసారి. తొలి రోజు ఓపెనర్లు యశస్వీ జైస్వాల్(57), రోహిత్ శర్మ(103)లు అర్ధ శతకాలు పూర్తి చేసుకోగా.. రెండో రోజు శుభ్‌మన్ గిల్(110), అరంగేట్రం కుర్రాడు దేవ్‌దత్ పడిక్కల్(65), సర్ఫరాజ్ ఖాన్(56)లు యాభై బాదేశారు.

### ఆస్ట్రేలియాపై తొలిసారి

భారత టాపార్డర్ తొలిసారి 1998లో ఈ ఫీట్ సాధించింది. ఆస్ట్రేలియాపై బ్యాటింగ్



ఆర్డర్‌లోని ఐదుగురు అర్ధ శతకాలతో చెలరేగారు. ఆ తర్వాత 1999లో మొహాలీ వేదికగా న్యూజిలాండ్‌పై టాప్-5 ఫిఫ్టీలు బాదారు. ఇక చివరిసారిగా 2009లో ముంబైలో శ్రీలంకపై భారత టాపార్డర్ హాఫ్ సెంచరీతో తడాఖా చూపించింది. ఓవర్‌నైట్ స్కోర్ 135-1తో రెండో రోజు ఇన్నింగ్స్ ఆరంభించిన భారత్‌కు రోహిత్.. శుభ్‌మన్ గిల్ భారీ స్కోర్ అందించారు. వీళ్లు సెంచరీలు బాదడంతో ఇంగ్లండ్ ఆధిక్యాన్ని దాటేసి.. టీమిండియా పటిష్ట స్థితిలో నిలిచింది. ఆ తర్వాత వచ్చిన పడిక్కల్(65), సర్ఫరాజ్ ఖాన్(56)లు ఇంగ్లండ్ బౌలర్లను ఓ ఆటాడుకుంటూ హాఫ్ సెంచరీ సాధించారు. దాంతో, టీమిండియా స్కోర్ 400 దాటింది. ప్రస్తుతం తొలి ఇన్నింగ్స్‌లో భారత్ ఆధిక్యం 210 పరుగులు దాటింది.

## క్వార్టర్స్‌కు చేరిన చిరాగ్-సాత్విక్ జోడీ..



పారిస్ వేదికగా జరుగుతున్న ఫ్రెంచ్ ఓపెన్ సూపర్ 750 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత పురుషుల డబుల్స్ ఆటగాళ్లు సాత్విక్ సాయిరాజ్ - చిరాగ్ శెట్టిలు క్వార్టర్స్‌కు దూసుకెళ్లారు. ప్రిక్వార్టర్స్‌లో వరల్డ్ నెంబర్ భారత జోడీ.. 21-13, 21-12 తేడాతో మలేషియాకు చెందిన మ్యాన్ వీ చోంగ్ - కై వూ టీ లను ఓడించి క్వార్టర్స్‌కు దూసుకొచ్చింది. 32 నిమిషాల్లోనే ముగిసిన ఈ పోరులో వరుసగా రెండు సెట్లను నెగ్గిన సాత్విక్ - చిరాగ్‌లు క్వార్టర్స్ బెర్త్ ఖాయం చేసుకున్నారు. గతేడాది నుంచి నిలకడగా ప్రతి టోర్నీలోనూ అదరగొడుతున్న భారత డబుల్స్ పెయిర్.. ఫ్రెంచ్ ఓపెన్ క్వార్టర్స్‌లో థాయ్‌లాండ్ ద్వయం జొమోక్ సుపక్ - కెడ్రెన్ కిట్టినుపొంగ్‌లను ఢీకొనునంది. 2023 చైనా ఓపెన్‌తో పాటు మలేసియా ఓపెన్ సూపర్ 1000లలో రన్నరప్‌గా నిలిచిన భారత ఆటగాళ్లు ఈ ఏడాది వరల్డ్ నెంబర్ వన్ ర్యాంకును కూడా సొంతం చేసుకున్న విషయం తెలిసిందే.

### వాళ్లు కూడా..

ఇదిలాఉండగా గాయం తర్వాత ఈ టోర్నీ ద్వారా బీడబ్ల్యూఎఫ్‌లలో రీఎంట్రీ ఇచ్చిన తెలుగమ్మాయి పీవీ సింధు.. వరల్డ్ నెంబర్ 10 వ ర్యాంకర్ జాంగ్‌ను ఓడించి క్వార్టర్స్‌కు చేరింది. క్వార్టర్స్‌లో ఆమె చైనా ప్లేయర్ వై.ఎఫ్‌చ చెన్‌తో తలపడుతోంది. ఉమెన్స్ డబుల్స్‌లో క్వార్టర్స్ చేరిన ట్రీసా జాలీ %--% గాయత్రి గోపీచంద్‌లు చైనా జోడీ చెన్ %--% జియాతో పోటీ పడనున్నారు. పురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్.. క్వార్టర్స్ చేరాడు.




# మంచు విష్ణు 'కన్నప్ప' ఫస్ట్ లుక్ రిలీజ్

మంచు విష్ణు హీరోగా వస్తున్న తాజా చిత్రం 'కన్నప్ప' మోహన్ బాబు నిర్మాణంలో వస్తున్న ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే. అత్యంత భారీ బడ్జెట్‌తో పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం రూపొందుతోంది. అయితే మహాశివరాత్రి కానుకగా ఈ సినిమా నుంచి మేకర్స్ మంచు విష్ణు ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఇక ఈ ఫస్ట్ లుక్‌లో విష్ణు జలపాతం నుంచి ఎంట్రీ ఇస్తూ.. బాణంను ఎక్కుపెట్టినట్లు కనిపిస్తున్నాడు. ప్రస్తుతం ఈ పోస్టర్ నెట్టింట వైరల్‌గా మారింది. మరోవైపు ఈ సినిమాలో మోహన్‌లాల్, మోహన్‌బాబు, ప్రభాస్ వంటి అగ్ర తారలు భాగమవుతున్నారు. ప్రభాస్ శివుడి పాత్రలో నటిస్తున్నట్లు వార్తలొస్తున్నాయి. ఇటీవల న్యూజిలాండ్‌లో లాంగ్ షెడ్యూల్ పూర్తి చేసుకున్న చిత్ర బృందం ఇండియాకు తిరిగొచ్చింది. తాజా సమాచారం ప్రకారం మార్చిలో మొదలయ్యే తాజా షెడ్యూల్‌లో ప్రభాస్ జాయిన్ కాబోతున్నట్లు తెలిసింది.



# అవకాశంతో కలను నెరవేర్చుకుంటున్నా!

'నాకు వచ్చిన ప్రతి అవకాశం నన్ను నా కలలకు దగ్గరగా తీసుకెళ్లింది' అంటోంది బాలీవుడ్ నాయిక భూమి పెడ్నేకర్. వైవిధ్యమైన కథలు, భిన్నమైన పాత్రలు ఎంచుకుంటూ ప్రేక్షకులను అలరించే ఆమె..ఇటీవలే విడుదలైన 'భక్షక్'తో మంచి విజయాన్ని అందుకుంది. ఇందులో జర్నలిస్టు వైశాలీ పాత్రలో కనిపించి విమర్శకుల ప్రశంసలు అందుకుంది. 'దమ్ లగా కే హైషా'తో చిత్రపరిశ్రమలో అడుగుపెట్టిన భూమి.. మొదటి సినిమాతోనే సినీప్రియుల్ని మెప్పించింది.'బదాయి దో', 'గోవింద్ నామ్ మేరా', 'భీడ్' లాంటి విజయవంతమైన చిత్రాలతో ఆకట్టుకున్న ఆమె.. బాలీవుడ్‌లో తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా తన సినీప్రయాణం గురించి మాట్లాడింది భూమి. 'తొమ్మిదేళ్లుగా నాకు ఇష్టమైన పనిని చేస్తున్నందుకు ఆనందంగా ఉంది. ఆ ప్రయాణం ముగిసి పదో సంవత్సరంలోకి అడుగుపెట్టబోతున్నాను. నటి అవ్వాలనేది చిన్నప్పటి నుంచి నాకున్న బలమైన కోరిక. అందుకే నాకు వచ్చిన ప్రతి అవకాశంతో నా కలను నెరవేర్చుకుంటున్నానే సంతోషం ఎప్పుడూ ఉంటుంది. కాస్టింగ్ అసిస్టెంట్ ఉద్యోగం నుంచి మొదలుకొని సినిమాలో హీరోయిన్‌గా ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నందుకు నాకెంతో సంతృప్తి ఉంది. నా ప్రతి విజయంలో తోడుగా ఉండి ప్రేమతో నన్ను ఆదరిస్తున్న అభిమానులకు కృతజ్ఞతలు' అంటూ రాసుకొచ్చింది భూమి. ప్రస్తుతం 'మేరి పత్నీ కా రీమేక్' చిత్రీకరణలో ఉందామె.

# ప్రేమలు' యూత్‌కి బాగా నచ్చుతుంది : రాజమౌళి

మలయాళంలో ఈ మధ్య వచ్చిన సినిమాలు బ్లాక్ బస్టర్ అయిన విషయం తెలిసిందే. అయితే సూపర్ హిట్ అయిన సినిమాలలో ప్రేమలు సినిమా కూడా ఒకటి. తెలంగాణ, హైదరాబాద్ బ్యాక్‌డ్రాప్‌లో రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా వచ్చిన ఈ చిత్రంమాలీవుడ్‌లో విడుదలైన బ్లాక్‌బస్టర్‌లలో ఒకటిగా నిలిచింది. ఇక ఇదే సినిమాను తెలుగులో రాజమౌళి తనయుడు ఎస్‌ఎస్ కార్తికేయ ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చిన విషయం తెలిసిందే. ఈ సినిమా నేడు విడుదల కాగా మూవీ చూసిన రాజమౌళి ఎక్స్ వేదికగా తన రివ్యూ ఇచ్చాడు. ”కార్తికేయ ప్రేమలు ని తెలుగులోకి తీసుకువచ్చినందుకు చాలా ఆనందంగా ఉంది. ప్రేమలు సినిమా చూస్తున్నంతా సేపు ఒక నవ్వుల పండుగలాగా అనిపించింది. రైటర్స్ మీమ్ భాషని ఈ సినిమాలో కరెక్ట్‌గా వాడుకున్నారు. యూత్‌కి ఈ సినిమా బాగా నచ్చుతుంది. నాకు అయితే ఆ అమ్మాయి రేణుని ట్రైలర్‌లో చూసినప్పుడే నచ్చింది. సినిమా చూశాక సచిన్ కూడా బాగా చేశాడు అనిపించింది. కానీ నా ఫేవరెట్ మాత్రం ఆదియే(జేకే %--% జస్ట్ కిడ్డింగ్)” అంటూ రాజమౌళి రాసుకోచ్చాడు. కాగా ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది.



# సైంధవ్ వచ్చేస్తున్నాడు



విక్టరీ వెంకటేష్ కెరీర్ లో ప్రతిష్టాత్మక 75వ చిత్రంగా తెరకెక్కింది సైంధవ్ మూవీ. సంక్రాంతి కానుకగా వచ్చిన ఈ సినిమా అట్టర్ ఫ్లాప్ అయింది.శైలేష్ కొలను డైరక్ట్ చేసిన ఈ యాక్షన్ మూవీని ఆడియన్స్ ఆదరించలేదు. అలా నష్టాలతో ముగిసిన ఈ సినిమా, ఆ తర్వాత ఓటీటీలో ప్రత్యక్షమైంది. ఇటు ఈటీవీ విన్ తో పాటు, అటు అమెజాన్ ప్రైమ్ లో ఈ సినిమా స్ట్రీమింగ్ కు వచ్చింది. ఓటీటీలో సైంధవ్ కు ఓ మోస్తరు రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడీ సినిమా బుల్లితెర వీక్షకుల ముందుకు రాబోతోంది. సైంధవ్ టెలికాస్ట్ డేట్ లాక్ అయింది. ఈ సినిమా శాటిలైట్ రైట్స్ ను ఈటీవీ దక్కించుకున్న సంగతి తెలిసిందే.మూవీని ఈనెల 17న ఈటీవీలో వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ గా ప్రసారం చేయబోతోంది. థియేటర్లు, ఓటీటీలో ఆకట్టుకోని ఈ సినిమా టీవీ వీక్షకుల్ని ఏ మేరకు మెప్పిస్తుందో చూడాలి. నిహారిక ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై వెంకట్ బోయనపల్లి నిర్మించిన ఈ సినిమాలో వెంకీ సరసన శ్రద్ధా శ్రీనాథ్ హీరోయిన్ గా నటించింది. కీలక పాత్రల్లో రుహానీ శర్మ, ఆండ్రియా, ఆర్య కనిపించారు. ఈ సినిమాతో టాలీవుడ్ కు పరిచయమయ్యాడు బాలీవుడ్ నటుడు నవాజుద్దీన్ సిద్ధిఖి. సంతోష్ నారాయణన్ ఈ సినిమాకు సంగీతం అందించాడు. ఎన్నో లెక్కలేసి వెంకీ చేసిన ఈ సినిమా ఫెయిల్ అవ్వడంతో దగ్గుబాటి ఫ్యాన్స్ డీలా పడ్డారు.



# మలయాళ డైరెక్టర్‌తో ధనుష్

మంజుమేల్ బాయ్స్.. ఇప్పుడు దక్షిణాది సినిమా పరిశ్రమలో మార్మోగిపోతున్న సినిమా పేరు. ఇది చిన్న బడ్జెట్‌లో రూపొందిన మలయాళ చిత్రం. విడుదలైన వారం రోజుల్లోనే ప్రపంచ వ్యాప్తంగా రూ.100 కోట్లు వసూలు చేసి రికార్డు సృష్టించింది. ఇంకా కూడా అనేకచోట్ల సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. ఒక యధార్థ సంఘటనతో రూపొందించిన ఈ చిత్రానికి చిదంబరం దర్శకుడు. ఈయన్ని పలువురు దక్షిణాది సినీ ప్రముఖులు కలిసి మరీ అభినందిస్తున్నారు.వారిలో హీరో ధనుష్ కూడా ఉన్నారు. ఈయన మలయాళ దర్శకుడు చిదంబరంను ఎంతగానో ప్రశంసించారు. కాగా చిదంబరం తన నెక్స్ట్ మూవీ తమిళంలో ఉండబోతుందని ప్రచారం సాగుతోంది. దీంతో చిదంబరం దర్శకత్వంలో ధనుష్ నటించడానికి సిద్ధం అవుతున్నారనే ప్రచారం సామాజిక మాధ్యమాల్లో జోరందుకుంది. ప్రముఖ నిర్మాత అన్బు సెళియన్ తన గోపురం ఫిలింస్ పతాకంపై నటుడు ధనుష్ హీరోగా ఓ చిత్రం చేయనున్నారు. ఈ చిత్రానికి మంజుమేల్ బాయ్స్ చిత్రం ఫేమ్ చిదంబరం దర్శకత్వం వహించే అవకాశం ఉన్నట్లు సమాచారం. అయితే ఈ దర్శకుడికి ముందుగా రోమియో ఫిలింస్ అధినేత రాహుల్ అడ్వాన్స్ ఇచ్చి బ్లాక్ చేసినట్లు తెలిసింది.

# బ్యాక్ టు బ్యాక్ హిట్స్.. రెమ్యునరేషన్ పెంచేసిన సుహాస్..!

టాలీవుడ్‌లో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ వరుస సక్సెస్‌ను ఖాతాలో వేసుకుంటున్నాడు యువ హీరో సుహాస్. ఇటీవలే అంబాజీపేట మ్యారేజ్ బ్యాండు సినిమాతో సూపర్ సక్సెస్ అందుకున్నాడు. ఈ చిత్రానికి థియేటర్లతోపాటు ఓటీటీలో కూడా మంచి రెస్పాన్స్ వస్తోంది. తాజాగా ప్రసన్నవదనం %ుతీశుఖయిఅఖు ఖుఖుఖుఎ% టీజర్‌తో అందరినీ పలుకరించాడు. మరోవైపు శ్రీరంగనీతులు, ఆనందరావ్ అడ్వంచర్స్ సినిమాలు కూడా ఈ టాలెంటెడ్ హీరో జాబితాలో ఉన్నాయి. కాగా వరుస హిట్స్‌ను ఎంజాయ్ చేస్తున్న సుహాస్ రెమ్యునరేషన్‌కు సంబంధించిన వార్త ఒకటి ఇప్పుడు నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. సుహాస్ తన పారితోషికాన్ని పెంచేశాడని జోరుగా చర్చ నడుస్తోంది. తాజా టాక్ ప్రకారం సుహాస్ ఏకంగా ఒక సినిమాకు రూ.2.5 కోట్లు డిమాండ్ చేస్తున్నాడట. ఇదే నిజమైతే సుహాస్ రాబోయే రోజుల్లో రెమ్యునరేషన్ విషయంలో లీడింగ్ హీరోల జాబితాలోకి చేరిపోయినా ఆశ్చర్యపోనవసరం లేదంటున్నారు మూవీ లవర్స్. ప్రసన్నవదనం చిత్రంలో పాయల్ రాధాకృష్ణ, రాశీ సింగ్, నందు, వివా హర్ష, నితిన్ ప్రసన్న, సాయి శ్వేత ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.
అర్జున్ వైకే డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రాన్ని మణికంఠ, ప్రసాద్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. విజయ్ బల్గానిన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రవీణ్ కుమార్ వీఎస్ఎస్ దర్శకత్వంలో సుహాస్ నటిస్తోన్న శ్రీరంగనీతులు టైటిల్ అనౌన్స్ మెంట్ పోస్టర్ ఆన్‌లైన్‌లో హల్ చల్ చేస్తోంది. ఈ మూవీలో రుహాణీ శర్మ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. విరాజ్ అశ్విన్, కేరాఫ్ కంచరపాలెం ఫేం కార్తీక్ రత్నం కీలక పాత్రలు పోసిస్తున్నారు. సుహాస్ మరోవైపు రామ్ పసుపులేటి దర్శకత్వంలో నటిస్తున్న ఆనందరావ్ అడ్వంచర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ




Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com